1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

ఆదిలాబాద్

మంగళవారం | జులై 02, 2024 | www.navatelangana.com

పల్లెలకు పల్లె వెలుగు బస్సు ప్రారంభం

నవతెలంగాణ-బోథ్

మారుమూల గ్రామాలు నిగ్నీ, బాబెర, కంటెగావ్, మర్లపల్లి, పాట్నాపూర్‌కు సోమవారం నుండి పల్లె వెలుగు బస్సు ప్రారంభమైంది. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నిర్మల్ డిపో మేనేజర్‌తో మాట్లాడి బోథ్ నుండి నిగ్నీ వరకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. కంటెగావ్‌కు చెందిన మాజీ సర్పంచ్ బాబుసింగ్ గ్రామస్తులతో కలిసలి బస్సు కండక్టర్, డ్రైవర్లను పూలమాలతో సన్మానించి స్వీట్లు పంచారు. ఎమ్మెల్యే చొరవతో పల్లె వెలుగు బస్సు ప్రారంభమైనందుకు ఆయా గ్రామాల ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.



గుట్కా, తంబాకు విక్రయిస్తే కేసులు నమోదు

నవతెలంగాణ-తాంసి

నిషేధిత గుట్కా, తంబాకును కిరాణా షాపులు, హోటళ్లలో విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని భీంపూర్ ఎస్సై మహమ్మద్ ఖలీం దుకాణదారులను హెచ్చరించారు. సోమవారం భీంపూర్ మండలం కరంజితో పాటు పలు గ్రామాల్లో కిరాణా షాపులు, పాన్ టేలాల్లో గుట్కా, తంబాకు నిల్వలను తనిఖీ చేశారు. దుకాణదారులకు, గ్రామస్తులకు గుట్కా, తంబాకు వల్ల కలిగే అనర్థాలను వివరించారు. నిషేధిత గుట్కా, తంబాకు విక్రయించే వారిపై చట్టపరమైన చర్యలతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.



అవస్థల్లో అంగన్‌వాడీలు..!

- ఏండ్లుగా అద్దె భవనాల్లోనే కొనసాగుతున్న చదువులు
- అనేక చోట్ల ప్రభుత్వ పాఠశాలల్లోనే కార్యకలాపాలు
- కొత్త భవన నిర్మాణాలపై దృష్టిసారించని ప్రభుత్వం
- తాజాగా పాత వాటికి మరమ్మతులు చేయాలని ఆదేశం

చిన్నారులకు ప్రీ ప్రైమరీ విద్యనే నేర్పిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలకు అవస్థలు తప్పడం లేదు. ఏండ్లుగా అద్దె భవనాల్లో కొనసాగుతుండటం..ప్రభుత్వం నుంచి అద్దె డబ్బులు సక్రమంగా రాకపోవడం మూలంగా ఇబ్బందులు పడాల్సివస్తోంది. మరోపక్క అనేక చోట్ల అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు లేకపోవడంతో అద్దె భవనాలతో పాటు ప్రభుత్వ బడుల్లోనే వీటిని నిర్వహించాల్సి వస్తోంది.గతంలో కొత్త వాటి నిర్మాణాలను ప్రారంభించిన ప్రభుత్వం అర్థాంతరంగా వదిలేయడంతో ఏండ్లు గడుస్తున్నా నూతన భవనాలకు మోక్షం లభించడం లేదు. తాజాగా కొత్త ప్రభుత్వం ఏర్పడగా.. శిథిలావస్థకు చేరిన అంగన్‌వాడీ భవనాలకు మరమ్మతులు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. దీంతో జిల్లాలో సుమారు 40 అంగన్‌వాడీ కేద్రాలకు మరమ్మతులు చేపట్టే ప్రక్రియకు అధికారులు శ్రీకారం చుట్టారు.



పాఠశాలలో కొనసాగుతున్న అంగన్‌వాడీ కేంద్రం

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు, కిషోరబాలికల ఆరోగ్యాన్ని పరిరక్షిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలు అవస్థలు పడుతున్నాయి. అనేకం వాటికి సొంత భవనాలు లేకపోవడంతో ఇరుకుగదుల్లో..అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. కొన్ని చోట్ల అద్దె భవనాలతో పాటు మరికొన్ని చోట్ల ప్రభుత్వ బడుల్లో వీటిని నిర్వహిస్తున్నారు. అరకొర సౌకర్యాల మధ్య ఉండటంతో ఈ కేంద్రాలకు రోజువచ్చే గర్భిణీలు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అనేక చోట్ల ఒకే గది ఉండటంతో దాంట్లోనే చిన్నారులకు పాఠాలు చెప్పడంతో పాటు భోజనం పెట్టడం, సరకులు నిల్వ చేయాల్సి వస్తోంది. అద్దె భవనాలకు సంబంధించి బకాయిలు ప్రభుత్వం ఏడాదికోసారి చెల్లిస్తోంది. దీంతో అనేక చోట్ల నెలనెలా అద్దె చెల్లించలేక అక్కడి ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారు. ఖాళీ చేయాల్సి వస్తుందనే భయంతో వారికి వచ్చే వేతనం నుంచే అద్దె బకాయిలు చెల్లిస్తున్నారు. సొంత భవనాల్లో ఉన్న ఈ కేంద్రాలకు సౌకర్యాలు కరువయ్యాయి. కరెంటు, ఫ్యాన్లతో పాటు మరుగుదొడ్ల సౌకర్యం కూడా ఉండటం లేదు. తాగునీటికి సైతం తీవ్ర ఇబ్బందులు పడాల్సివస్తోందని ఆయా కేంద్రాల నిర్వాహకులు చెబుతున్నారు.



పాఠశాలలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రం గ్యాస్ స్టౌ, సిలిండర్

పాత వాటికే మరమ్మతులు..!

జిల్లాలో 992 ప్రధాన అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా 264 మినీ అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. వీటి పరిధిలో 28,087మంది పిల్లలు చదువుకుంటున్నారు. ఇందులో సుమారు 500వరకు అద్దె భవనాల్లోనే కొనసాగుతుండగా.. మరో 400 అంగన్‌వాడీ కేంద్రాలు సమీపంలోని ప్రభుత్వ బడుల్లో కొనసాగుతున్నాయి. ఏండ్లుగా చిన్నారులు, గర్భిణీలకు పోషకాహారంతో పాటు ఆటపాటలతో కూడిన చదువునందిస్తు వారి ఆరోగ్యాన్ని పరిరక్షిస్తున్న ఈ కేంద్రాల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. వివిధ శాఖలకు చెందిన భవన నిర్మాణాలపై ఆసక్తి చూపిస్తున్న ప్రభుత్వం పేద చిన్నారులు చదువుకునే ఈ కేంద్రాల పట్ల అలసత్వం వహిస్తోందనే విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా అనేక కేంద్రాల్లో సౌకర్యాలు లేకపోవడం.. శిథిలావస్థకు చేరడంతో కేవలం 44 చోట్ల మాత్రమే మరమ్మతులు చేయాలని అధికారులు నిర్ణయించారు. ఈ కేంద్రాలకు కొత్తగా సొంత భవనాలు నిర్మించాలని ఏండ్లుగా డిమాండ్ వినిపిస్తున్నా ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి.

ఆదిలాబాద్ గ్రామీణ మండలం అంకోలి పంచాయతీ పరిధిలోని చింతగూడ గ్రామంలో నిర్మాణం మొదలుపెట్టిన అంగన్‌వాడీ కేంద్రం ఇది. ఇక్కడ భవనం లేకపోవడంతో కొత్త వాటిని ప్రభుత్వం మంజూరుచేసింది. కానీ కేవలం ఫిల్లర్లు వేసి వదిలేయడంతో కేంద్రం లేకుండాపోయింది. దీంతో సమీపంలోని ప్రభుత్వ పాఠశాలలోనే అంగన్‌వాడీ కేంద్రం సరకులు ఈ మూలకు నిల్వ ఉంచి భోజనం పెట్టడంతో పాటు పిల్లలకు పాఠాలు చెప్పాల్సి వస్తోంది.



కొత్త నిర్మాణాలపై ఆదేశాలు రాలేదు : సబిత, జిల్లా స్త్రీ, శిశుసంక్షేమశాఖాధికారి, ఆదిలాబాద్

జిల్లాలో కొత్తగా అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలకు సంబంధించి ప్రభుత్వం తమకు ఎలాంటి ఆదేశాలు రాలేదు. ఇప్పటికే ప్రారంభించిన నిర్మాణాలపై ఎలాంటి స్పష్టత రాలేదు. కానీ శిథిలావస్థకు చేరిన వాటిని మరమ్మతులు చేయాలని సూచించారు. ఇందుకు సంబంధించి నిధులు ఉన్నతాధికారులు విడుదల చేయనున్నారు.

ఉద్యోగ నియామకాల్లో అవకతవకలపై ఫిర్యాదు

నవతెలంగాణ-మంచిర్యాల

జిల్లా వైద్య శాఖలో ఒప్పంద ప్రాతిపదికన నేషనల్ హెల్త్ మిషన్ కింద భర్తీ చేసిన ఉద్యోగాల్లో అవక తవకలు జరిగాయంటూ పలువురు వైద్యాధికారి అనితకు ఫిర్యాదు చేశారు. వైద్య శాఖ ఆధ్వర్యంలో నేషనల్ హెల్త్ మిషన్ పథకం కింద జిల్లాలో ఖాళీగా ఉన్న ఏఎన్ఎం, డేటా ఎంట్రీ ఆపరేటర్, ఫార్మాసిస్ట్ పోస్టులు భర్తీ చేసేందుకు ఫిబ్రవరి నెలలో నోటిఫికేషన్ వెలువడింది. న్నికల కోడ్ నేపథ్యంలో సెలక్షన్ ప్రక్రియ ఆలస్యంగా జరగడంతో వారం రోజుల క్రితం అర్హుల లిస్ట్ ఫైనల్ చేసి సోమవారం ఎంపికైన అభ్యర్థులకు జాయినింగ్ ఆర్డర్స్ అందించారు. ఉద్యోగాల ఎంపిక ప్రక్రియలో అవకతవకలు జరిగాయంటూ, తిరిగి ఎంపిక చేయాలని జుమ్మిడి విజయ్ ఫిర్యాదు చేశాడు. ఉద్యోగాల్లో జరిగిన అవకతవకలపై వచ్చిన ఫిర్యాదు మేరకు జిల్లా వైద్యాధికారి అనితను వివరణ కోరగా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పూర్తి విచారణ జరుపుతామని తెలిపారు.

డాక్టర్లను సన్మానించిన చిన్నారులు

నవతెలంగాణ-బోథ్

డాక్టర్స్ డే సందర్భంగా మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ డాక్టర్ శైలజ, ప్రయివేట్ డాక్టర్ విశ్వనాథ్‌ను సోమవారం మండల కేంద్రానికి చెందిన నాగభూషణ్ పాఠశాల విద్యార్థులు సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కిషోర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

తాంసి : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్లు శ్రావ్యవాణి, నర్మదను ఆరోగ్య సిబ్బంది శాలువాతో ఘనంగా సత్కరించారు. డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సూపర్వైజర్ తుల శ్రీరామ్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

బదిలీ పొందిన ఎస్జీటీలను విడుదల చేయాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఇటీవల జరిగిన ఎస్జీటీల కౌన్సెలింగ్‌లో బదిలీ పొందిన ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీయూటీఫ్) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీకాంత్, జలంధర్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆరు సంవత్సరాల తర్వాత జరుగుతున్న ఈ బదిలీల్లో ఉపాధ్యాయులు ఎన్నో ఆశలతో కౌన్సెలింగ్‌లో పాల్గొన్నారని, కానీ వారిని విడుదల చేయకుండా ఆశలను అడియాసలు చేశారని పేర్కొన్నారు. సుదూర ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ప్రభుత్వ నిర్ణయం గొడ్డలిపెట్టు లాంటిదని, ఖాళీల ప్రదర్శనలో అనధికార రేషనలైజేషన్ చేపట్టడం, బదిలీ పొందిన అందరూ ఉపాధ్యాయులను రిలీవ్ చేయకపోవడం లాంటి చర్యలు వల్ల ఎస్జీటీ ఉపాధ్యాయులు తీవ్ర నిరాశకు గురవుతున్నారని తెలిపారు. డీఎస్సీ నియామకాలు జరిగే వరకు వేచి చూడకుండా విద్యా వాలంటీలను నియమించి ఎస్జీటీలందరినీ వెంటనే రిలీవ్ చేయాలని పేర్కొన్నారు.

ప్రిన్సిపల్‌గా వీరస్వామి బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సంజయ్ గాంధీ పాలిటెక్నిక్ కళాశాల నూతన ప్రిన్సిపాల్‌గా వీరస్వామి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతిగా మూడున్నర సంవత్సరాల నుంచి విధులు నిర్వర్తిస్తున్నారు. గతంలో ఇదే కళాశాలలో లెక్చరర్‌గా పని చేశారు. ఇదివరకు ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వర్తించిన భరద్వాజ పదవీ విరమణ పొందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా కళాశాల విభాగాధిపతులు రాజ్‌కుమార్, మాషయ్య, రాజన్న, సుజయ్, క్రాంతికుమార్, పరిపాలన అధికారి రాజేష్, అధ్యాపకులు, సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

ఉరేసుకొని మహిళ ఆత్మహత్య

కడెం : మండలంలోని నవాబ్‌పేట్ గ్రామానికి చెందిన మేడి కావ్య(29) అనారోగ్యంతో బాధపడుతూ మనస్థాపానికి గురై ఆదివారం ఆత్మహత్య చేసుకుంది. ఎస్ఐ కృష్ణసాగర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..కావ్య చాలా కాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. ఎన్ని ఆస్పత్రులు తిరిగినా నయం కాకపోవడంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుంది. మృతురాలి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

ఆదిలాబాద్‌టౌన్ : పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి గెడం కేశవ్ అన్నారు. ఈ విషయమై సోమవారం ఆర్డీవోను కలిసి వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న 7వేల పైచిలుకు కోట్ల రూపాయల స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయకపోవడం ద్వారా విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. విద్యార్థులు చదివిన కళాశాలలో తమ కోర్సు పూర్తి చేసిన కూడా వారి సర్టిఫికెట్లు కళాశాల యాజమాన్యాలు ఇవ్వడం లేదని, దీనిద్వారా ఉన్నత చదువులకు ఉద్యోగాల కోసం సన్నద్ధమవుతున్న వారికి ఇబ్బందికరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

అడవిపంది దాడిలో గాయపడ్డ ఆదివాసీ మహిళకు పరామర్శ

నార్నూర్: అడవిపంది దాడిలో గాయపడ్డ గాదిగూడ మండలంలోని కొలమా గ్రామానికి చెందిన రత్తుబాయి సోమవారం ఆదివాసీ మండల సంక్షేమ పరిషత్ నాయకులు పరామర్శించారు. నాలుగు రోజుల క్రితం వ్యవసాయం పనులకు వెళ్తున్న సమయంలో అడవి పంది దాడి చేయగా గాయాలయ్యాయి. అటవీ శాఖ అధికారులు స్పందించి ప్రభుత్వం తరపున ఆదుకోవాలని నాయకులు కోరారు. పరామర్శించిన వారిలో నాయకులు కుమ్ర శంకర్, విలాస్, సత్యపాల్, భీంరావ్, దేవ్‌రావ్ ఉన్నారు.

బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలి

ఆదిలాబాద్‌టౌన్ : బదిలీ అయిన ప్రతి ఉపాధ్యాయుడిని వెంటనే రిలీవ్ చేయాలని తపస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సునీల్ చౌహాన్, వలబోజు గోపీకృష్ణ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్జిటి ఉపాధ్యాయుల బదిలీల్లో భాగంగా బదిలీ అయిన ఉపాధ్యాయులను రేషనలైజేషన్ పేరుతో వారిని అదే పాఠశాలలో కొనసాగించడాన్ని ఖండించారు. ఇప్పటికే ఈ బదిలీలలో అంతర్గత రేషనలైజేషన్ పాటించి ఉపాధ్యాయ పోస్టులను తగ్గించి చూపించినప్పటికీ మళ్లీ రేషనలైజేషన్ పేరుతో వారిని రిలీవ్ చేయకుండా ఉండడం సరికాదని పేర్కొన్నారు. వెంటనే ఆ ఉత్తర్వులను వెనక్కి తీసుకొని బదిలీ అయిన ప్రతి ఉపాధ్యాయుడిని రిలీవ్ చేసి వారి స్థానంలో విద్యా వాలంటీర్లను నియమించాలని పేర్కొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్సీ

ఆసిఫాబాద్ : ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ నాయకుడు పురాణం సతీష్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రేను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పలు అంశాలు వారి మధ్య చర్చకు వచ్చాయి. ఈ కార్యక్రమంలో రెబ్బెన జడ్పిటిసి సంతోష్, గుండి ఎంపిటిసి మల్లేష్, మాజీ ఎంపీపీ బాలేష్‌గౌడ్, నాయకులు అబ్దుల్లా, ప్రతాప్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఆదిలాబాద్‌రూరల్ : ఆదిలాబాద్ మండలంలో మంగళవారం 33కేవీ బంగారిగూడ ఫీడర్ మరమ్మతుల కారణంగా మండలంలోని బంగారిగూడ, పిప్పల్‌ధరి, అంకోలి సబ్‌స్టేషన్ల పరిధిలో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ తిరుపతిరెడ్డి తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని వినియోగదారులందరూ సహకరించాలని కోరారు.

రాజకీయాలకు అతీతంగా జిల్లాను అభివృద్ధి చేద్దాం

- రాష్ట్ర మంత్రి, జిల్లా ఇన్‌చార్జి సీతక్క
- కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్ష
- పెండింగ్ సమస్యలు, సీజనల్ అంశాలపై చర్చ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమంలో అధికారులకు సహకరించే బాధ్యత ప్రజాప్రతినిధులదని, రాజకీయాలకు అతీతంగా అందరం కలిసి అంకిత భావంతో జిల్లాను అభివృద్ధిలో ముందంజలో ఉండే విధంగా సమిష్టిగా కృషి చేద్దామని రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమశాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.



దివ్యాంగులకు సహాయక ఉపకరణాల పంపిణీ

కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన వికలాంగులకు సహకార ఉపకరణాలు పంపిణీ చేశారు. వికలాంగుల అవసరమగు చంక కర్రలు, మూడు చక్రాల బండి, మోటోరిజెడ్ వెహికలే, ల్యాప్‌టాప్, అంధుల కర్రలు, ఫోర్ జీ ఫోన్, క్యాలిపర్స్, వీల్ చైర్స్ ఎంపీ త్రీ ప్లేయర్స్, బ్యాటరీ వీల్‌చైర్, టీచింగ్‌కు సంబంధించిన పుస్తకాలు మొదలగు పరికరాలు పంపిణీ చేశారు. దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.

సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

జిల్లా అధికారుల సమీక్షలో మంత్రి సీతక్క మాట్లాడుతూ అధికారులు సమన్వయం, అంకితభావంతో పని చేయాలని, సంక్షేమ అభివృద్ధి ఫలాలు గ్రామ ప్రజలకు అందేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా మిషన్ భగీరథ, రహదారులు, వైద్యం, మహిళా శిశు సంక్షేమ శాఖ, ఇరిగేషన్, అంగన్‌వాడీ కేంద్రాలపై సమీక్షించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్యాధికారులు గ్రామాల్లో అవగాహన కల్పించాలని, అక్కడ వైద్యాధికారులు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వరదల కారణంగా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా సరఫరా అవుతున్న పౌష్టికాహారం, గుడ్లు తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని, నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలని తెలిపారు.

మిషన్ భగీరథతో ఇంటింటికీ నీరందించాలి

మిషన్ భగీరథ ద్వారా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు సరిగా లేకపోవడం వల్ల గ్రామాలలో నీటి ఎద్దడి తలెత్తుతోందని, మిషన్ భగీరథ నీటిని ఇంటింటికి అందించే దిశగా పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రణాళికాబద్ధంగా పని చేయాలని, అధికారులు ప్రజలతో మమేకమై ప్రభుత్వం అమలు చేసే ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడికి అందేలా చూడాలని తెలిపారు. రహదారులు, అంతర్గత రహదారులను అభివృద్ధి చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కార్యాచరణ ప్రకారంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని, పెండింగ్‌లో ఉన్న రోడ్ల నిర్మాణ పనులు, వంతెనలు త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రతి గ్రామానికి చేరే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమావేశంలో ఎస్పీ గౌస్ ఆలం, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా, జిల్లా అదనపు కలెక్టర్ శ్యామలదేవి, ఆర్డీవో వినోద్‌కుమార్, ఎమ్మెల్యేలు పాయల శంకర్, వెడ్మ బొజ్జు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి



నవతెలంగాణ-నిర్మల్

ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల అర్జీలను ఆమె స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఇప్పటి వరకు శాఖల వారీగా పెండింగ్‌లో ఉన్న జిల్లా ప్రజావాణి, సీఎం ప్రజావాణి దరఖాస్తుల పరిశీలన చేపట్టి ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ధరణి, రెవెన్యూ, వ్యవసాయం, కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇతర భూసమస్యల వంటి అంశాలపై ఫిర్యాదులు అధికంగా వచ్చాయని సంబంధిత శాఖల అధికారులు దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. వనమహోత్సవ కార్యక్రమంలో విరివిగా మొక్కలు నాటాలని, శాఖల వారీగా నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. మండలాల వారీగా ప్రత్యేక అధికారులు ప్రభుత్వ హాస్టళ్లు, తాగునీరు, సానిటేషన్‌లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్, కిషోర్‌కుమార్, డీఆర్ఓ భుజంగ్‌రావు, ఆర్డీఓ రత్నాకళ్యాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నారులను రక్షించి బాల్యాన్ని కాపాడుకుందాం



నిర్మల్ : చిన్నారులను రక్షించి వారి బాల్యాన్ని కాపాడుకుందామని ఎస్పీ డా.జి.జానకి షర్మిల అధికారులకు పిలుపునిచ్చారు. జూలై 1 నుండి 31 వరకు ఆపరేషన్ ముస్కాన్ 10వ విడతలో భాగంగా జిల్లాలకు చెందిన చైల్డ్ వెల్ఫేర్, చైల్డ్ ప్రొటక్షన్, రెవెన్యూ, విద్యా, వైద్యా, లేబర్ విభాగాలకు చెందిన అధికారులతో సోమవారం పోలీస్ కార్యాలయంలో భరోసా సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. తప్పిపోయిన, వదిలేయబడిన, నిర్లక్ష్యం చేయబడిన, రోడ్డుపై భిక్షాటన చేస్తున్న బాల కార్మికులుగా పనిచేస్తున్న 18 సంవత్సరాల వయస్సులోపు పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చి అప్పగించడం లేదా పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. జిల్లాలో ఎక్కడైన బాలకార్మికులు కనబడితే వెంటనే డయల్ 100కి గాని, 1098 చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్‌కు గాని ఫోన్ చేసి సమాచారం అందించే విధంగా ప్రజల్లో అవగాహన పెంచాలని తెలిపారు. ఇకపై రానున్న రోజుల్లో బాలకార్మికుల వ్యవస్థా నిర్మూలకు ప్రతి నెల ఒక కార్యక్రమాన్ని నిర్వహించబడేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా ప్రతినెల ఒక్కో రంగాన్ని ఎంచుకొని ఆయా రంగాల్లో పనిచేసే బాలకార్మికులను గుర్తించి వారిని వెట్టిచాకిరి నుండి విముక్తి కలిగించాలని, ముఖ్యంగా చిన్నారులతో వెట్టిచాకిరి చేయించుకోవడం చట్టరీత్యా నేరమని, ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అనంతరం ముస్కాన్ పదవ విడత వాల్‌పోస్టర్లు ఆవిష్కరించారు. సమావేశంలో సోన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నవీన్‌కుమార్, ఎస్ఐ జ్యోతిమణి, చైల్డ్ వెల్ఫేర్, లేబర్ శాఖ, ఏహెచ్‌టియు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

జర్నలిస్టులపై బెదిరింపులు ఆపాలి

- మంత్రి సీతక్కకు జర్నలిస్టు జేఏసీ వినతి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

వార్తలు రాస్తున్న జర్నలిస్టులపై అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు వ్యక్తులు బెదిరింపులకు దిగడంతో పాటు కేసులు పెట్టించే ప్రయత్నం చేస్తున్నారని, వీటిని నివారించాలని జర్నలిస్టు జేఏసీ నాయకులు తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర, జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్కను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఇటీవల ఆదిలాబాద్ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పరాజయంపై విశ్లేషణాత్మక వార్త రాసిన ఓ ఛానల్ జర్నలిస్టును అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడు బెదిరించడమే కాకుండా ఇతరులతో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టించే ప్రయత్నం చేశారని పేర్కొన్నారు. సదరు జర్నలిస్టును ఒక రోజుంతా పోలీసుస్టేషన్‌లో ఉంచి ఇబ్బంది పెట్టారని వివరించారు. ప్రభుత్వ వ్యతిరేక వార్తలు రాశారనే కారణంగా మరో ఇద్దరు విలేకరులను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించారని గుర్తు చేశారు. వార్తలు రాసిన జర్నలిస్టులపై కేసులు పెట్టడం వంటి చర్యలు ప్రజాస్వామ్యానికి, పత్రిక స్వేచ్ఛకు విరుద్ధమని మంత్రికి వివరించారు. ఆయా విషయాలపై దృష్టి సారించి సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోవడంతో పాటు భవిష్యత్తులో జర్నలిస్టులపై దాడులు, బెదిరింపులు, కేసులు నమోదు చేయించడం వంటి పరిణామాలు లేకుండా చూడాలని కోరారు.

నిరసన తెలుపుతూ కార్యక్రమం కవరేజీ

అంతకుముందు స్థానిక మావల పార్కుకు వెళ్లిన జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపే ప్రయత్నం చేయగా పోలీసులు తొలత అనుమతించలేదు. దీంతో జర్నలిస్టులంతా పార్కు గేటు వద్దనే ఆగిపోయారు. నల్లబ్యాడ్జీలు తీస్తేనే లోపలికి అనుమతిస్తామని పోలీసులు చెప్పడంతో గేటు వద్దనే మంత్రి కార్యక్రమం కవరేజ్ నిమిత్తం ఉండంతో పోలీసులు ఉన్నతాధికారులు స్పందించారు. డీఎస్పీ అక్కడికి చేరుకోని లోపలికి అనుమతించారు. అదే నల్లబ్యాడ్జీలతో అక్కడ జరిగిన కార్యక్రమాన్ని కవర్ చేశారు. అక్కడి కార్యక్రమం అనంతరం కలెక్టరేట్ వద్ద జర్నలిస్ట్ జేఏసీ మంత్రి సీతక్కకు వినతిపత్రం అందించగా స్పందించిన మంత్రి అలాంటి ఘటనలు జరగకుండా చూస్తామని భరోసా ఇచ్చారు.

ఇండ్ల స్థలాలు అందిస్తామని భరోసా

జిల్లాకు వచ్చిన మంత్రి సీతక్కను జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరగా మంత్రి స్పందించారు. దీనికి సంబంధించిన విధివిధానాలు రూపొందిస్తున్నామని, త్వరలోనే అందజేసేందుకు చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో జేఏసీ కన్వీనర్ నూకల దేవేందర్, కోకన్వీనర్ బిర్కుర్‌వార్ వెంకటేష్, పలువురు జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

రాథోడ్ రమేష్ కుటుంబ సభ్యులకు పరామర్శ

నవతెలంగాణ-ఉట్నూర్

మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ కుటుంబ సభ్యులను ఆదివారం రాత్రి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌తో కలిసి మంత్రి సీతక్క పరామర్శించారు. ముందుగా మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జిల్లా, నియోజకవర్గ ప్రజలకు అయన చేసిన సేవలు మరవలేనివని అన్నారు. వారి వెంట టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్తు మల్లేష్, ఆసిఫాబాద్ జిల్లా డీసీసీ విశ్వప్రసాద్, ఆసిఫాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జీ అజ్మీరా శ్యామ్ నాయక్, బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్, కాంగ్రెస్ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జీ ఆత్రం సుగుణ, కాంగ్రెస్ మండల నాయకులు ఉన్నారు.



వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్న రైతులు

నవతెలంగాణ-బోథ్

రైతు భరోసా, రైతు రుణమాఫీ చేయకపోవడంతో రైతులు ప్రయివేటు వడ్డీ వ్యాపారస్తులను ఆశ్రయిస్తున్నారని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగేపు బోర్రన్న అన్నారు. రైతులు వ్యాపారస్తుల నుంచి అధిక వడ్డీకి అప్పులు తెచ్చుకొని, విత్తనాలు కొనుక్కొని తమ పంటపొలంలో విత్తనాలు వేసుకోవడం జరిగిందన్నారు. ఈ విషయాలపైన రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, రైతులకు వెంటనే రైతు భరోసా నిధులను విడుదల చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు తీసుకున్న అప్పులు విపరీతంగా పెరిగి అప్పులు తీర్చలేక మనోవేదనకు గురై ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో రైతులు మారుతీ, అంబాజీ, భూమన్న, సుంగన్న, నారాయణ పాల్గొన్నారు.



బ్రిడ్జి నిర్మాణ పనులకు భూమిపూజ



నవతెలంగాణ-ఉట్నూర్

మండలంలోని రామలింగంపల్లి నుంచి శ్యామ్‌నాయక్ తండ వరకు రూ.3.75 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు, బ్రిడ్జి నిర్మాణ పనులకు సోమవారం మంత్రి సీతక్క భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం రైతుబంధు, రూ.2లక్షల రుణమాఫీ చేయడానికి ప్రణాళికను సిద్ధం చేస్తుందని అన్నారు. ప్రజలకు గ్రామానికి వెళ్లడానికి ఇబ్బందులు కలగకుండా రోడ్డు, బ్రిడ్జిలను నిర్మిస్తున్నామని, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను అభివృధి చేసే దిశలో ముందుకు సాగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఈఈ, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జీ ఆత్రం సుగుణ, జెడ్పీటీసీ చారులత రాథోడ్, ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు, వైస్ ఎంపీపీ బాలాజీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు ఉన్నారు.

చరిత్ర ఉట్టి పడేలా అమర వీరుల స్మృతివనం ఏర్పాటు

- ఇంద్రవెల్లి అమర వీరుల స్థూపానికి పర్యాటక శోభ



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

జల్, జంగిల్, జమిన్, అటవీ హక్కుల సాధనకై పోరాడి అమరులైన వీరుల స్తూపం వద్ద చరిత్ర ఉట్టి పడేలా స్మృతి వనం ఏర్పాటు చేయబోతున్నామని మంత్రి సీతక్క, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని అమర వీరుల స్తూపానికి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఐటీడీఏ పీఓ, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి అమర వీరుల స్తూపానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం స్మృతి వన పనులకు భూమిపూజ చేసి ప్రారంభించారు. అనంతరం స్మృతి వనం నమూనాను చూశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మంత్రి సీతక్క, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ అన్ని హంగులతో అమర వీరుల స్తూపాన్ని పర్యటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.95లక్షలు మంజూరు చేసిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారన్నారు. పర్యాటకులతో పాటు అమరవీరులకు నివాళులర్పించడానికి వచ్చే ఆదివాసులకు ఆకర్షించేందుకు అన్ని రకాల మొక్కలు, చేట్లను నాటడం జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున 1 ఎకరం భూమి కొనుగోలు చేసి ఇస్తామని హామీ ఇచ్చారు. ఆసిఫాబాద్ జిల్లాలోని జోడేఘాట్‌లో కుమురంభీం మ్యూజియంలో అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తోందని తెలిపారు. అన్ని సౌకర్యాలతో ఇంద్రవెల్లి అమర వీరుల స్మృతి వనం అద్భుతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. త్వరలో అమరులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామన్నారు. కుమురంభీమ్‌ను స్ఫూర్తిగా తీసుకోని ముందుకెళ్లాలని సూచించారు. హైమన్‌డార్ఫ్ ఆదివాసుల జీవన స్థితిగతులపై అధ్యయనం చేసి, ప్రత్యేక చట్టాలు తేవడానికి కృషి చేశారని, అయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సబ్బండా వర్గాల అభ్యున్నతికీ కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ఎస్పీ గౌస్ ఆలం, పీఓ ఖుష్బు గుప్తా, ఆర్డీఓ జీవాకర్, జెడ్పీటీసీ పుష్పలత, ఈఈ భీంరావు, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ కే.మనోహర్, ఆత్రం సుగుణ, ఆడే గజేందర్, నాయకులు యాకుబ్ బేగ్, మెస్రం నాగ్‌నాథ్, సార్మేడి దుర్గు పటేల్, జుగాది, రగల్ జెండా కమిటీ, ఆదివాసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా మొరం అక్రమ తవ్వకాలు

- పట్టించుకోని సంబంధిత శాఖాధికారులు



నవతెలంగాణ-నేరడిగొండ

మండలంలోని కుప్టి గ్రామశివారులో మొరం అక్రమ తవ్వకాలు జోరుగా కొనసాగుతున్నాయి. కొందరు అక్రమార్కులు ప్రకృతి సంపదను కొల్లగొట్టి ఆదాయ వనరుగా మార్చుకుంటున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా తవ్వకాలు కొనసాగిస్తుండటంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతోంది. మండలంలోని కుప్టి శివారులో యథేచ్ఛగా అక్రమార్కులు జెసీబీ సాయంతో తవ్వకాలు జరిపి ట్రాక్టర్ల ద్వారా తరలిస్తు సోమ్ము చేసుకుంటున్నారు. పట్టపగలు మొరం తవ్వకాలు జరుపుతున్న సంబంధిత శాఖాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయమై తహసీల్దార్‌ను ఫోన్‌లో సంప్రదించగా ఫోన్ ఎత్తలేదు.

అంత్యక్రియలు అధికారికంగా నిర్వహించకపోవడం సిగ్గుచేటు



నవతెలంగాణ-ఉట్నూర్

మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ అంత్యక్రియలు అధికారికంగా నిర్వహించకపోడం సిగ్గు చేటని టీటీఎఫ్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు జాదవ్ రవీందర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదిలాబాద్ ఎంపీగా, ఎమ్మెల్యేగా, జెడ్పీ చైర్మెన్‌గా ప్రజలకు సేవలు అందించారని అన్నారు. రాథోడ్ రమేష్ అంత్యక్రియలు ప్రభుత్వం అధికారిక లాంచనాలతో నిర్వహించకపోడం బాధకరమని అన్నారు. అదే రోజు మృతి చెందిన డి.శ్రీనివాస్ అంత్యక్రియలను ప్రభుత్వ అధికారిక లాంచనాలతో ఎలా నిర్వహించారాని ప్రశ్నించారు. ఒక మహోన్నతమైన గిరిజన నాయకుడిని గుర్తించకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ తప్పిదమన్నారు. సంపన్న వర్గాలకు ఒక రకమైన ప్రోటోకాల్, అణగారిన వర్గాలకు ఒక రకమైన ప్రోటోకాల్ అని అన్నారు. ఈ విషయాన్ని ఖానాపూర్ నియోజకవర్గ ప్రజలు అందరూ గమనిస్తున్నారని మండిపడ్డారు. మున్ముందు గిరిజనుల సత్తా ఎంటో మీరే చూస్తారని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వేతనాలు ఇవ్వాలని సీఆర్టీల ధర్నా



నవతెలంగాణ-ఉట్నూర్

వేతనాలు ఇవ్వాలని సోమవారం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయం ఎదుట సీఆర్టీలు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీఆర్టీల రాష్ట్ర కార్యదర్శి గేడం శ్రీనివాస్ మాట్లాడారు. గత నాలుగు నెలలుగా వేతనాలు రాక పోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. అన్ని శాఖల మాదిరిగానే, ప్రతి నెల వేతనాలు చెల్లించాలని, మిగిలిన 30 శాతం ఏరియర్స్‌ను ఇవ్వాలని, పదో తరగతిలో 100శాతం ఉత్తీర్ణత తీసుకురావడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ నెల 14లోపు వేతనాలు చెల్లించకుంటే జూలై 15 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలు జిల్లా అధ్యక్షులు ఉయిక రమేష్, కార్యదర్శి వంశి, శ్రీనివాస్, ప్రకాష్ పాల్గొన్నారు.

రిమ్స్‌లో ఘనంగా డాక్టర్స్‌డే వేడుకలు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

డాక్టర్‌డే వేడుకలను రిమ్స్‌లోని ఆడిటోరియంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఐఎంఏ, బెస్ట్ ఫ్రెండ్స్ హెల్ప్ వెల్ఫర్ సొసైటీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించగా, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ హాజరై ప్రారంభించారు. ముందుగా కేక్ కట్ చేసి తోటి వైద్యులకు డాక్టర్ డే శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు బాలకేంద్రం చిన్నారులు స్వాగత నృత్య ప్రదర్శన ప్రదర్శించారు. మూషిక వాహనం పాటపై నృత్యం చేయగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. దీంతో చిన్నారులను శాలువాతో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. వైద్య రంగంతో పాటు సామాజిక సేవల్లో రాణిస్తున్న వారిని శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందించారు. ఈ సందర్భంగా రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ మాట్లాడుతూ వైద్యులు ప్రజలకు సేవే లక్ష్యంగా చికిత్సలు అందిస్తున్నారని తెలిపారు. రిమ్స్‌కు వచ్చే రోగులకు 24 గంటల పాటు అందుబాటులో ఉంటూ నాణ్యమైన వైద్యం అందిస్తున్నామన్నారు. తమ సేవలతోనే వైద్యులకు మంచి గుర్తింపు ఉంటుందని తెలిపారు. అనంతరం ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ శ్యామ్ ప్రసాద్‌తో పాటు పలువురు రక్తదానం చేశారు. అనంతరం రిమ్స్ డైరెక్టర్‌ను వైద్యులు శాలువాతో సత్కరించి, డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ అశోక్, శ్యాం, సుమలత, బెస్ట్ ఫ్రెండ్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు, సిబ్బంది, వైద్యులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడలకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-నార్నూర్

మండలంలోని చిత్తగూడ, ఉమ్రి ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైనట్లు సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సీహెచ్ రవికుమార్ తెలిపారు. జూన్ 27న జరిగిన జిల్లాస్థాయి స్పోర్ట్ సెలక్షన్‌లో పాఠశాలకు చెందిన సంగీత, జీ.సావిత్రిబాయి, జీ.చంద్రకాంత్ అడ్మిషన్ ఇన్ టూ ఫోర్త్ క్లాస్ ఇన్‌లో ఎంపికైనట్లు పేర్కొన్నారు. జూలై 8న జరిగే రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపిక కావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించడం గర్వంగా ఉందని పోషకులు ఉపాధ్యాయున్ని విద్యార్థులను అభినందించారు.

రైతుల సూచనలు ప్రభుత్వానికి నివేదిస్తాం



నవతెలంగాణ-తాంసి

రైతుల సలహాలు ప్రభుత్వానికి నివేదిస్తామని డీసీఓ కార్యాలయ సూపరింటెండెంట్ ముజాఫర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో రైతులకు ప్రత్యేక మహా సభ కార్యక్రమాన్ని నిర్వహించి, సలహాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గతంలో ఉన్న ప్రభుత్వం ఇటువంటి నిబంధన లేకుండా బీడు భూములకు లేఔట్లకు వందల ఎకరాలు ఉన్న నాయకులు, ప్రభుత్వ ఉద్యోగులకు రైతు భరోసా ఇవ్వడంతో ప్రభుత్వ పథకం అభాసు పాలు కావడంతో పాటు ప్రభుత్వానికి వేల కోట్ల నిధులు వృధా అవడాన్ని ప్రభుత్వం గమనించి, ఒక నిబంధనతో ఒక్కో రైతుకు ఎన్ని ఎకరాల వరకు రైతు భరోసాతో పాటు రైతు రుణమాఫీ ఇవ్వాలని ఆలోచనతో రైతుల సలహాలు, సూచనలు తీసుకోవడానికి ప్రతి మండలంలో ఈ సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఐటి కట్టే వారికి రైతు భరోసా పథకం నుంచి తొలగించాలని ఆలోచనతో ఉందన్నారు. రైతులు ఒక్కో రైతుకు ఏడు ఎకరాల నుంచి పది ఎకరాల వరకు, రైతు భరోసా పథకం ఇవ్వాలని సూచించారని అన్నారు. నివేదికను ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఈఓ కేశవ్, ఏఓ రవీందర్, వైస్ చైర్మెన్ ధనుంజయ్, కార్యవర్గ సభ్యులు అశోక్ రెడ్డి, భూమారెడ్డి, బుజ్జన్న, చంద్రయ్య, రైతులు వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, మహేందర్, రామ్‌రెడ్డి, ఏఈఓ ఉన్నారు.

పశువుల యజమానులను పిలిపించి చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-బోథ్

పట్టణంలోని విచ్చలవిడిగా పశువులు తిరుగుతున్నాయని, వాటి యజమానులను పిలిపించి, చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త జక్కుల వెంకటేష్ ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీవో రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. పశువులు గ్రామాల్లో తిరుగుతూ ఇంటి ముందర పేడ వేస్తు పరిసరాలను అపరిశుభ్రం చేస్తున్నాయని, దీనితో ఈగలు, దోమలు చేరి, మలేరియా, డెంగ్యూ లాంటి వ్యాధులు ప్రబలుతున్నాయని అన్నారు. అదేవిధంగా గ్రామ సమీపంలో పంట పొలాల్లో తిరుగుతూ పంటలను తింటూ నాశనం చేస్తున్నాయని అన్నారు. అధికారులు స్పందించి పశువుల యజమానులకు పిలిపించి, రోడ్లపై తిరుగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

గిరిజనుల సమస్యలు పరిష్కరిస్తాం



నవతెలంగాణ-ఉట్నూర్

గిరిజన ప్రజల సమస్యలను పరిష్కారానికి పటిష్ట చర్యలు తీసుకోవాలని ఏపీఓ కనక భీంరావ్ అన్నారు. సోమవారం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన గిరిజన ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలంటూ అర్జీలను అందజేశారు. ఇంద్రవెల్లి మండలం ధనోరా గ్రామానికి చెందిన జైరాం అంగన్‌వాడీకి గోడ మంజూరు చేయాలని, ఉట్నూర్ మండలం శ్యామ్ నాయక్ తండా గ్రామానికి చెందిన జనాబాయి తనకు ఉద్యోగం ఇప్పించాలని, ఇచ్చోడ చెందిన వంశీ తనకు ఆర్థిక సాయం చేయాలని వినతిపత్రం అందజేశారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ప్రజావాణిలో ఏఓ రాంబాబు, ఎపీఓ, హెచ్ఓ సందీప్, జెడీఎం నాగభూషణం, ప్రిన్సిపాల్ మెస్రం మనోహర్, డీపీఓ ప్రవీణ్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ అడుగుజాడల్లో నడవాలి



నవతెలంగాణ-బోథ్

వీరనారి చాకలి ఐలమ్మ అడుగుజాడల్లో నడువాలని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుదా రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన వీరనారి అన్నారు. ఉద్యమ నాయకుడు కేసీఆర్ సీఎం అయిన తరువాత ప్రత్యేక చొరవతో తెలంగాణ పాఠశాల విద్యలో చాకలి ఐలమ్మ జీవిత చరిత్రను పాఠ్యంశంలో చేర్చడం జరిగిందన్నారు. అంతేకాకుండా చాకలి ఐలమ్మను తెలంగాణ తల్లిగా గుర్తించి, 2021 సెప్టెంబర్ 26 నుంచి చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలను నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజనాల సంధ్యారాణి, ఎంపీటీసీ మహేందర్, కన్వీనర్ నారాయణ్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు సురేందర్ యాదవ్, శ్రీధర్‌రెడ్డి, నాయకులు మెడిచెల్మ ప్రవీణ్, రమణ, పంద్రం శంకర్, సురేష్, రజక సంఘం సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

డాక్టర్ల సేవలు అభినందనీయం

- ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



నవతెలంగాణ-భైంసా

వైద్యరంగంలో ప్రపంచంలోనే మన దేశం తన కంటూ ప్రత్యేక సాధించిందని, వైద్య వృత్తిని ఎంచుకొని సేవ చేస్తున్న వైద్యుల సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. సోమవారం డాక్టర్స్‌డేను పురస్కరించుకుని ఆయన మాట్లాడారు. ఆరోగ్యం బాగా లేనప్పుడు డాక్టర్ పైనే నమ్మకంతో ప్రజలు ఆస్పత్రికి వస్తారని, అందుకే మన పూర్వీకులు వైద్యో నారాయణో హరి అన్నారన్నారు. కరోనా క్లిష్ట పరిస్థితుల్లో ఎందరో ప్రజల ప్రాణాలు కాపాడి, కొందరు వైద్యులు సైతం ప్రాణాలు కోల్పోవడం జరిగిందన్నారు. ప్రాణాలకు తెగించి, కరోనా కాలంలో సేవలు అందించిన వైద్యుల సేవలను ఆయన గుర్తు చేశారు. కరోనా వ్యాక్సిన్‌ను కనుగొని మన దేశం ప్రపంచానికి దిక్సూచిగా నిలిచిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రజల కోసం తమ కుటుంబాలకు సమయం వెచ్చించకుండా సేవ చేస్తున్న వైద్యులందరికీ డాక్టర్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. వైద్యరంగం మరింత అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు.

ఉన్నత స్థాయికి ఎదగాలి



నవతెలంగాణ-బోథ్

ప్రతి ఒక్కరూ ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రయివేటు పాఠశాలకు దీటుగా ఉండాలని అన్నారు. విద్యావ్యవస్థ బలోపేతానికి గత తెలంగాణ ప్రభుత్వమే కారణమన్నారు. మోడల్ పాఠశాలలో అదనపు గదులకు నిర్మించేందుకు కృషి చేస్తామన్నారు. అదేవిధంగా పాఠశాల క్రీడా ప్రాంగణంలో మొరం వేయించి, క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సంధ్యారాణి, మండల కన్వీనర్ నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్, సొనాల సర్పంచ్ సదానందం, ఉప సర్పంచ్ పల్లవి, నాయకులు సుధీర్‌రెడ్డి ప్రవీణ్, నీళ్ల లింగారెడ్డి, సురేష్, కట్ట భూమేష్, రామారావు, రమణగౌడ్, సురేష్, ఎల్కరాజు, బాబు సింగ్, పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్యులకు సన్మానం

నవతెలంగాణ-జన్నారం

ప్రాణాలను కాపాడడంలో వైద్యుల సేవలు ప్రశంసనీయమని జన్నారం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కస్తూరి సతీశ్ అన్నారు. డాక్టర్స్ డే పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేస్తున్న వైద్యులను, సిబ్బందిని, ఆశా వర్కర్లను లయన్స్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యులు ఆస్పత్రి సిబ్బంది, లయన్స్ క్లబ్ కోశాధికారి జగదీష్, కార్యదర్శి సందీప్, రీజియన్ సెక్రటరీ భూమేష్ పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో ఘనంగా డాక్టర్స్ డే

నవతెలంగాణ-నార్నూర్

మండల కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రిలో సోమవారం వైద్యసిబ్బంది డాక్టర్‌డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ డాక్టర్ రాంబాబును సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సీహెచ్ఓ లక్ష్మి, హెచ్ఈఓ నాందేవ్, పీహెచ్ఎన్ఓ సుశీల, హెల్త్ సూపర్ వైజర్లు చౌహాన్ చరణ్‌దాస్, సత్తవ్వ, రాజమ్మ, వైద్య సిబ్బంది హిమబిందు, ప్రియాంక ఉన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచాలి

నవతెలంగాణ-నార్నూర్

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హెచ్ఈఓ పవార్ రవీందర్ అన్నారు. సోమవారం గాదిగూడ మండలంలోని మెడిగూడలో వైద్య సిబ్బందితో వైద్య శిబిరం నిర్వహించారు. రక్త పరీక్షలు నిర్వహించిన అనంతరం ఉచిత మందులు పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. మురుగు నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. వైద్య శిబిరంలో హెచ్ఏలు బాపూరావ్, సురేష్, ఆశా ద్రుపదబాయి ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కుమురంభీం ఆసిఫాబాద్
మంగళవారం | జులై 02, 2024 | www.navatelangana.com

మొక్కలు నాటి సరంక్షించాలి

నవతెలంగాణ-రెబ్బెన



ప్రతి ఒక్కరు పర్యవరణ పరిరక్షణకు మొక్కలు నాటి సంరక్షించాలని గోలేటి ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్ అన్నారు. సోమవారం ఎస్‌బీఐ జాతీయ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ సేవాలాల్ చారిటబుల్ ట్రస్ట్, గోలేటి గ్రామ కమిటీ మొక్కలు నాటారు. ఇందులో మేనేజర్‌తో పాటు ఎఫ్ఆర్ఓ పాల్గొని మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ సామూహికంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం హర్షనీయమన్నారు. పర్యవరణ సమూతుల్యం కోసం మొక్కులు ఎంతో అవసరమన్నారు. వృక్షాలు లేక సమయానికి వర్షాలు రావడం లేదన్నారు. చెట్లతోనే మానవ మనుగడ సాధ్యమన్నారు. కార్యక్రమంలో గోలేటి గ్రామ పెద్దలు, యువకులు, పిల్లలు, అటవీ క్షేత్రాధికారి రెబ్బెన స్టాఫ్ పాల్గొన్నారు.

వారసంత వేలం వాయిదా

నవతెలంగాణ-చింతలమానేపల్లి



మండల కేంద్రంలో బుధవారం నిర్వహించే వారసంత వేలం సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. జులై 2024 నుండి మార్చి 2025 వరకు నిర్వహణకు వేలంపాట ప్రక్రియ ప్రత్యేక అధికారి ఎంపీడీఓ కోట ప్రసాద్ ఆధ్వర్యంలో కొనసాగింది. వేలం పాటలో నలుగురు పాల్గొనగా రూ.20వేల డిపాజిట్ రూపంలో జమ అనంతరం, గత సంవత్సరం రూ.90 వేల వేలంపాట పోగా, ఈ సంవత్సరం 9 నెలలకు సర్కారీ వారి పాట రూ. 46 వేలకు పాడగా అందుకు ఎవరూ కూడా ముందుకు రాక పోవడంతో వారసంత వేలం పాట వాయిదా వేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు తిరుపతి గౌడ్, శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి ఆసిఫ్ అలీ, కరోబర్ విలాస్ ఉన్నారు.

వసతి గృహాల సమస్యలు పరిష్కరించాలి

- కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దినకర్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లోని సమస్యలు పరిష్కరించాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ డిమాండ్ చేశారు. ప్రజావాణిలో భాగంగా కలెక్టర్ వెంకటేష్ ధోత్రేకు కేవీపీఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 10 సాంఘిక సంక్షేమ వసతి గృహాలున్నాయని, అందులో 7 ప్రిమెట్రిక్, 3 పోస్టు మెట్రిక్ వసతి గృహాలున్నాయని తెలిపారు. జిల్లా కేంద్రంలోని బాలురవసతి గృహం పాత భవనంతో పాటు ఇరుకు గదుల్లో ఉండడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వాంకిడిలో మూతపడిన సాంఘిక సంక్షేమ వసతి గృహంలో సమీకృత వసతి గృహాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభమై 20 రోజులు గడుస్తున్నప్పటికీ విద్యార్థులకు నోట్ బుక్కులు కార్పెట్లు అందజేయలేదని కలెక్టర్ దృష్టికి తీసుకళ్లినట్లు వెంటనే స్పందించిన కలెక్టర్ అధికారులను పిలిచి ఆదేశించినట్లు వివరించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి దుర్గం రాజ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు మస్కే నగేష్, దొంగ్రి మహేశ్వర్, జిల్లా నాయకులు మదాస్, నాగేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్

మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సోమవారం భారత సేవా ఆశ్రమ సంఘం ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పంపిణీ చేశారు. 14 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు, 4 ఉన్నత పాఠశాలల్లో భారత సేవా ఆశ్రమ సంఘం హైదరాబాద్ ప్రతినిధి అతుల్ మహారాజ్ జీ నోట్ బుక్స్ అందజేశారు. కార్యక్రమంలో నారాయణ్ కుందు, ఆత్మారి శ్రీనివాస్, రతన్ గయిన్, విద్యార్థులు పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఎసీఎంఓ ఉద్దవ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బాలికల ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన మూడు రోజులు అత్యంత శిక్షణ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి బోధిస్తున్న ఉపాధ్యాయులు సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయులకు మూడు రోజుల పాటు వృత్యాంతర శిక్షణ కల్పించినట్లు తెలిపారు. గణితం, ఇంగ్లీష్, ఫిజికల్ సైన్స్, బయోసైన్స్, సోషల్ స్టడీస్ సబ్జెక్ట్ ఉపాధ్యాయులకు కల్పించిన శిక్షణ సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులకు ఆంగ్ల సామర్థ్యాలను పెంపొందించేందుకు ఆయా సబ్జెక్టు ఉపాధ్యాయులు వారి పాఠశాలలో అంకితభావంతో పని చేయాలని సూచించారు. పదవ తరగతిలో ఈ విద్యా సంవత్సరం 100శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా సబ్జెక్టు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో క్షేత్రయ్య, స్పోర్ట్స్ ఆఫీసర్ మీనారెడ్డి, కోర్సు డైరెక్టర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణారావు, డీఆర్‌పీ వామన్ రావు, రిసోర్స్ పర్సన్స్ అరుణదేవి, వెంకటరమణ, ఇంగ్లీష్ సబ్జెక్టు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎస్సీ మోర్చా జిల్లా ఇన్‌చార్జిగా తిరుపతి

నవతెలంగాణ-బెజ్జూర్

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా భారతీయ జనతా పార్టీ దళిత మోర్చా ఇన్‌చార్జిగా బెజ్జూర్ మండలం సలుగు పెళ్లి (ఊట్ సారంగపల్లి) గ్రామానికి చెందిన కుమ్మరి తిరుపతిని నియమిస్తూన్నట్లు రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ ప్రకటించారు. ఈ సందర్భంగా సోమవారం లేఖను అందించారని తిరుపతి అన్నారు. తనపై నమ్మకంతో రెండవసారి జిల్లా ఇన్‌చార్జి నియామకానికి సహకరించిన ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్, క్రాంతి కిరణ్‌లకు ధన్యవాదములు తెలిపారు.

నేడు వారసంత వేలంపాట

నవతెలంగాణ-పెంచికల్‌పేట్

మండలంలోని ఎల్కపల్లి, చెడ్వాయి వారసంత వేలం పాటలను మంగళవారం ఎలకపల్లిలో, బుధవారం చేడువాయి గ్రామాలలో నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శులు చంద్రశేఖర్, రాధ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారసంత వేలంలో పాల్గొనేవారు రూ.5000 డిపాజిట్ చెల్లించడంతో పాటు గ్రామపంచాయతీకి ఎలాంటి బకాయిలుండవద్దని తెలిపారు. వేలం పాటలో పాల్గొనాలన్నారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-బెజ్జూర్

ఈ నెల 3న మండలం సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ మాధవి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు విధిగా హాజరుకావాలని కోరారు.

ప్రోటోకాల్ లేనివారిని అనుమతించొద్దు

- ఎమ్మెల్యే కోవ లక్ష్మి
- కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా



ధర్నా అనంతరం అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే కోవలక్ష్మి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో నిర్వహించే వివిధ రకాల అభివృద్ధి కార్యక్రమాలకు ప్రోటోకాల్ లేని కాంగ్రెస్ నాయకులను అనుమతించొద్దని ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. ఆదివారం మంత్రి సీతక్క పర్యటనలో జిల్లాలోని రెబ్బెన మండల కేంద్రంలో ప్రోటోకాల్ పాటించకపోవడంపై జిల్లా కేంద్రంలో పార్టీ శ్రేణులతో కలిసి తన నివాస గృహం నుండి పాదయాత్రగా వెళ్లి కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం అదనపు కలెక్టర్ దాసరి వేణు, ఆర్డీఓ లోకేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మంత్రి అధికారిక కార్యక్రమాల్లో ప్రోటోకాల్ పాటించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకుల పార్టీ కార్యక్రమాల వలే అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని ఆరోపించారు. జిల్లా అభివృద్ధి చేయడం ఆహ్వానించదగ్గదే అయినప్పటికీ ఒక ఆదివాసీ ఎమ్మెల్యేగా తనకు గుర్తింపు ఇవ్వకపోవడం ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు. సాటి ఆదివాసీ మంత్రికి కూడా ఇంత చిన్న విషయం తెలియదా అని అన్నారు. తమ పార్టీ కార్యకర్తలను ఆదివారం రెబ్బెన పర్యటనలు డీసీసీ అధ్యక్షుడు ఇష్టం వచ్చినట్టు మాట్లాడరని కార్యకర్తలు తన వద్ద ఆవేదన వ్యక్తం చేశారని తెలిపారు. తమకు కూడా బూతులు మాట్లాడే సామర్థ్యం ఉందని హెచ్చరించారు. రాజకీయంగా ఎదుర్కోలేక ఇటువంటి కుతంత్రాలు పన్నుతున్నారని ఆరోపించారు. భవిష్యత్తులో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు విశ్వ ప్రసాద్, ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్యాం నాయక్ అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు ప్రారంభోత్సవాల్లో పాల్గొంటే తడాఖా చూపుతామని హెచ్చరించారు. తాను పార్టీ మారుతున్నట్లు కాంగ్రెస్ నాయకులు అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని అన్నారు. కార్యకర్తలను ఇబ్బందులు పెట్టే ఉద్దేశంతోనే ఇటువంటి ప్రచారాలు చేస్తున్నారని పేర్కొన్నారు. రాజకీయాల్లో ఉన్నన్ని రోజులు కేసీఆర్‌తోనే ఉంటానని పునరుద్ఘాటించారు. ప్రతిపక్షంలో ఉంటూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రభుత్వ మద్దతు లేకున్నప్పటికీ ప్రజల మద్దతు ఉంటుందన్నారు. రెబ్బెనలో జరిగిన ఘటన మరోసారి జరగకుండా చూడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వాంకిడి, కెరమెరి, సిర్పూర్(యు) జడ్పీటీసీలు అజయ్ కుమార్, ధృపదభాయ్, అరుణ, వివిధ మండలాల ఎంపీపీలు సౌందర్య, భాగ్యలక్ష్మి సింగిల్ విండో చైర్మన్ అలీ బిన్ అహ్మద్, జిల్లా నాయకులు సరస్వతి, రవీందర్, లాల, భీమేష్, నాయకులు పాల్గొన్నారు.

బొగ్గు బ్లాకులను సింగరేణికే కేటాయించాలి



డీవైజీఎం భీంరావ్‌కు వినతిపత్రం అందిస్తున్న టీజీబీకేఎస్ నాయకులు

నవతెలంగాణ-రెబ్బెన

తెలంగాణలో బొగ్గు బ్లాకులను సింగరేణి సంస్థలకే కేటాయించాలని, వేలం పాటను రద్దు చేయాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు కోరారు. సోమవారం కేంద్రం నిర్ణయానికి వ్యతిరేకంగా నిరసనలు తెలిపారు. గోలేటి సీహెచ్‌సీలో డీవైజీఎం భీంరావ్‌కు వినతిపత్రం అందించారు. అదే బెల్లంపల్లి ఏరియా వర్క్‌షాపులో సంఘం ఉపాధ్యక్షుడు ఎం.శ్రీనివాస్ ఆధ్వర్యంలో వినపత్రం అందించారు. ఇందులో భాగంగానే ఖైరిగూడ ఓసీపీ వద్ద కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి కేంద్రం తీరును వ్యతిరేకిస్తు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ కోట్ల రూపాయలు ఖర్చు చేసి తెలంగాణలో బొగ్గు నిక్షేపాలను గుర్తిస్తుందన్నారు. భూగర్భంలోని బొగ్గును వెలికితీయడానికి సింగరేణికి హక్కు కల్పించడం సహజ న్యాయమని అన్నారు. కొంతకాలంగా కొత్త బొగ్గు బ్లాకులను సింగరేణి సంస్థకు కేటాయించకపోవడం, పాత బ్లాకులలో బొగ్గు నిల్వలు కరిగిపోతుండడంతో సింగరేణి ఉనికికి ప్రమాదం ఏర్పడిందన్నారు. సంస్థలో పనిచేస్తున్న 41 వేల మంది ఉద్యోగుల భవిష్యత్తు ఆందోళనకరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగా రాష్ట్రంలో ప్రారంభించదలచిన కోయగూడెం, సత్తుపల్లి బొగ్గు బ్లాకులను, ప్రస్తుతం వేలం ప్రక్రియలో ఉన్న శ్రావణపల్లి ఓసీపీ గని బ్లాకుతో పాటు కళ్యాణ్ ఖని 8 బొగ్గు బ్లాకులను సింగరేణి సంస్థకే కేటాయించే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని బొగ్గు బ్లాకుల వేలం ప్రక్రియలో సింగరేణి సంస్థ పాల్గొనకూడదని కోరారు. బొగ్గు బ్లాకుల వేలంలో పాల్గొనడమంటేనే ప్రయివేటీకరణకు అంగీకరించడమన్నారు. నిర్ణయాన్ని మానుకోకపోతే ఆందోళనలు చేస్తామన్నారు. కార్యక్రమాలలో గోలేటి సీహెచ్‌సీ ఫిట్ కార్యదర్శి మీరు రమేష్, అలవేణి సంపత్, మంత్ సమ్మయ్య, ఖైరిగూడ ఓపెన్ కాస్ట్‌లో ఏరియా కార్యదర్శి మారిన వెంకటేష్, సెంట్రల్ కమిటీ సభ్యులు ఓరం కిరణ్, జూనియర్ తిరుపతి, జీఎం ఆఫీస్‌లో ఫిట్ కార్యదర్శి గడ్డం రవీందర్, ఏరియా వర్క్ షాప్‌లో ఫీట్ కార్యదర్శి రాజేశం చంద్రయ్య, వైకుంతం ఏరియా స్టోర్‌లో ఫిట్ కార్యదర్శి రమేష్, గణపతి పాల్గొన్నారు.

ప్రజావాణి సమస్యలు త్వరగా పరిష్కరించాలి

- కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



అర్జీలు స్వీకరించి సమస్యలు తెలుసుకుంటున్న కలెక్టర్ వెంటేష్ ధోత్రే

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ప్రజావాణి సమస్యలు త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల వద్ద నుండి అర్జీలు స్వీకరించారు. అంతకుముందు అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారులు ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని సూచించారు. వివిధ ప్రాంతాల నుండి ఎన్నో ఆశలతో అధికారుల వద్దకు ప్రజలు వస్తారని వారికి అందుబాటులో ఉండడంతో పాటు సమస్యల పరిష్కారంపై దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఆసిఫాబాద్ పట్టణం హాడ్కో కాలనీకి చెందిన అవిడపు రామయ్య జన్కాపూర్ గ్రామశివారులో తన పేరిట పట్టాగల భూమిలో అనుభవదారుడి కాలంలో వేరే వ్యక్తి పేరు వస్తున్నందున విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. చింతలమానెపల్లి మండలం బాబాసాగర్ గ్రామానికి చెందిన ఎల్ములె నాందేవ్ తన కుమారుడికి వికలాంగ పింఛను మంజూరు చేయాలని దరఖాస్తు సమర్పించారు. ఆసిఫాబాద్ మండలం కొమ్ముగూడ గ్రామానికి చెందిన ఇగురపు వాణి తనకు ఇల్లు మంజూరు చేయాలని, వాంకిడి మండలంలోని సల్పల గూడా గ్రామానికి చెందిన కుమరం జుగాదిరావు కనర్గాం గ్రామ శివారులో తన తండ్రిపేరిట గల భూమికి పట్టా మంజూరు చేసి తనకు పాసు బుక్కు మంజూరు చేయాలని వినతి అందించారు. ఆసిఫాబాద్ మండలంలోని బూర్గూడ గ్రామానికి చెందిన రైతులు తమ గ్రామం గుండా నాలుగువరుసల రహదారి నిర్మాణంలో అమర్చిన రైలింగ్ వల్ల వ్యవసాయ చేనులకు వెళ్లడానికి ఇబ్బందులు ఉన్నందున దారి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. సిర్పూర్-టి మండలం పారిగాం గ్రామానికి చెందిన రైతులు తమ గ్రామానికి చెందిన గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న క్షేత్ర సహాయకుడు అవకతవకలకు పాల్పడుతున్నందున విచారణ జరిపి చర్యలు తీసుకోవాలిని దరఖాస్తు సమర్పించారు. దహెగాం మండలం కమ్మార్‌పల్లి గ్రామానికి చెందిన కంకణాల భాగ్యలక్ష్మి తన పట్టాభూములకు హద్దురాళ్ళకు కొలతలు చేయాలని చలాన్ కట్టిన ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని కొలతలు జరిపించేవిధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు అర్జీలను సమర్పించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దాసరి వేణు, ఆర్డీఓ లోకేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పందుల నివారణకు చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-రెబ్బెన

బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి టౌన్‌షిప్‌లో గల సింగరేణి కార్మికుల క్వార్టర్లలో పందులు స్వైర్య విహారం చేస్తున్నాయని గోలేటి మాజీ సర్పంచ్ సుమలత అన్నారు. సోమవారం బెల్లంపల్లి ఏరియా జీఎం డి.రవి ప్రసాద్‌ని కలిసి వినతిపత్రం అందజేసి సమస్యలను తెలియజేశారు. క్వార్టర్లలో పందులు గుంపులు గుంపులుగా తిరుగుతున్నాయని జీఎం దృష్టికి తీసుకువచ్చారు. వర్షకాల ప్రారంభమైన నేపథ్యంలో వాటి వల్ల అనేక వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. కార్మికులు, కుటుంబాలకు వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. దీనిపై జీఎం సానుకూలంగా స్పందించారని, త్వరలోనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. అదే విధంగా ఆరోగ్య పరిరక్షణ చర్యలు తీసుకోవాలని జీఎం సూచించారన్నారు. కార్యక్రమంలో సింగరేణి కార్మికుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

వైద్య వృత్తి నిబద్ధతతో చేయాలి

- జిల్లా వైద్యాధికారి తుకారాం బట్
- ఘనంగా వైద్యుల దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

వైద్య వృత్తి ఎంతో నిబద్ధతతో చేయాల్సి ఉంటుందని జిల్లా వైద్యాధికారి తుకారం బట్ అభిప్రాయపడ్డారు. జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో సిబ్బందితో కలిసి డాక్టర్స్ డే వేడుకలు జరుపుకున్నారు. సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ వైద్యులు తమ వృత్తిలో ఎప్పటికప్పుడు కొత్తదనాన్ని నేర్చుకోవడంతో పాటు సేవే లక్ష్యంగా ముందుకు సాగాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో వైద్య శాఖలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరు నిబద్ధతతో విధులు నిర్వహించాలన్నారు. వైద్య వృత్తి ఎంతో ఛాలెంజ్‌లతో కూడుకుని ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ డెమో నాగలక్ష్మి, డీపీహెచ్ఎన్ నరసమ్మ, ఆఫీసు సూపరింటెండెంట్ చంద్రశేఖర్, డీఎస్ఓ రమేష్ చంద్ర, జూనియర్ అసిస్టెంట్లు గోపి, తుకారం, స్రవంతి, మణికాంత్, ఫాతిమా, సురేష్, డీపీయూ ప్రశాంత్, ఎన్‌హెచ్ఎం మేనేజర్ ప్రవీణ్, డీఈఓలు శివ, షకీల్, అశోక్, క్వాలిటీ మేనేజర్ సాయికుమార్ పాల్గొన్నారు.

సరస్వతి శిశుమందిర్‌లో

జిల్లా కేంద్రంలోని సరస్వతి శిశు మందిర్‌లో వైద్య దినోత్సవం సందర్భంగా మంచిర్యాల విభాగ్ అధ్యక్షులు డాక్టర్ విష్ణువర్ధన్ రావుని ఘనంగా సన్మానించారు. సందర్భంగా వైద్యుల గొప్పతనాన్ని వారు కొనియాడారు. అనంతరం అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రభంధకారిణి, కార్యదర్శులు కొడిపాక వేణుగోపాల్, నాగుల శ్రీనివాస్, విభాగ్ కార్యదర్శి దహెగాం గోవిందరావు, అకడమిక్ ఇన్‌చార్జి పూదరి సత్యనారాయణ, కమిటీ సభ్యులు కల్లూరి సంతోష్, జంజిరాల శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు పటిష్ట చర్యలు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు పటిష్ట చర్యలు తీసుకున్నట్లు అదనపు ఎస్పీ (అడ్మిన్) ప్రభాకర్ రావు అన్నారు. జిల్లా కేంద్రంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాస్కర్, డీసీపీఓ మహేష్, డీసీఆర్బీ సీఐ రమేష్, ఇన్‌చార్జి డీఈఓ ఉదయ బాబుతో కలిసి ఆపరేషన్ ముస్కాన్-10పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం పటిష్ట చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో జిల్లాలో పూర్తిస్థాయిలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించనున్నట్లు వివరించారు. జిల్లాలోని రెండు డివిజన్‌లలో ప్రత్యేక టీంలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పని ప్రదేశాల్లో బాల కార్మికులుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అన్ని శాఖల అధికారులు అంకితభావంతో పనిచేసి బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సీడబ్ల్యూసీ మెంబెర్స్ సమీరుల్లాఖాన్, దశరత్, ఆసిఫాబాద్, కాగజనగర్ టీం సభ్యులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి ఏరియాలో 112 శాతం బొగ్గు ఉత్పత్తి



నవతెలంగాణ-రెబ్బెన

బెల్లంపల్లి ఏరియాలో 112 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు బెల్లంపల్లి ఏరియా జీఎం డి.రవి ప్రసాద్ తెలిపారు. సోమవారం గోలేటిలోని జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జూన్ మాసానికి సంబంధించిన ఉత్పత్తి ఉత్పాదకత వివరాలను వెల్లడించారు. సింగరేణి నిర్దేశించిన లక్ష్యాలను 3 లక్షల టన్నులకు గాను 3,36 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు వివరించారు. గోలేటి ఓసీ ఫారెస్ట్ భూమి 6,15 హెక్టర్లు అనుమతుల కోసం ముమ్మారం చేస్తున్నట్లు తెలిపారు. సోనాపూర్ కాలనీ కోసం ఫిల్టర్ బెడ్ సమీపంలో ఉన్న ల్యాండ్‌ను త్వరలోనే కేటాయిస్తామన్నారు. సింగరేణి కార్మికుల శ్రేయస్సు కోసం కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ రెడ్డి మల్ల తిరుపతి, ఐఈడీ ఉజ్వల్ కుమార్, బెహరా పాల్గొన్నారు.

జిల్లాలో 30 పోలీస్ యాక్ట్ పొడగింపు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో శాంతి భద్రతల దృష్ట్యా, ప్రశాంతతను పెంపొందించేందుకు జిల్లా అంతటా జులై 1 నుండి జులై 31 వరకు పోలీస్ ఆక్ట్ 1861 అమల్లో ఉంటుందని ఎస్పీ డివి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉన్నందున జిల్లాలో సబ్ డివిజనల్ పోలీస్‌అధికారి, పోలీస్ ఉన్నత అధికారుల నుంచి అనుమతి లేకుండా ఎటువంటి పబ్లిక్ మీటింగ్‌లు, ఊరేగింపులు, ధర్నాలు జరుపరాదని, నిషేదిత ఆయుధములు వాడరాదన్నారు. ప్రజలకు ఇబ్బంది, చిరాకు కలిగించేందుకు దారితీసే పబ్లిక్ మీటింగ్‌లను నిషేదమన్నారు. జిల్లాలో 30 ఆక్ట్ అమల్లో ఉన్నందున నియమ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ నియమ నిబంధనలు విధి నిర్వహణలో ఉన్న పోలీసులకు, మిలిటరీ అధికారులకు, విధినిర్వహణలో ఉన్న హోంగార్డ్స్, అంత్యక్రియ ఊరేగింపులకు వర్తించవని తెలిపారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్

కాగజ్‌నగర్ మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 3న ఉదయం 11.30 గంటలకు మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రమేష్ తెలిపారు. ఈ సమావేశానికి ఎంపీటీసీలు, జడ్పీటీసీ, అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే

నవతెలంగాణ-రామకృష్ణాపూర్



పట్టణ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం డాక్టర్స్ డే, పోస్టల్ డే లను ఘనంగా నిర్వహించారు. స్థానిక సింగరేణి ఏరియా ఆసుపత్రి వైద్యులను డీవైసీఎంఓ ఉష ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సభ్యులు వైద్యులను శాలువాలతో సత్కరించి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పోస్టల్ డే సందర్భంగా స్థానిక పోస్ట్ ఆఫీస్ లోని సిబ్బందిని శాలువాలతో సన్మానించి వారికి పోస్టల్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణాపూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గాజుల రాజేష్ కన్న, కార్యదర్శి పాకల శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారి ఆడెపు లక్ష్మణ్, జెడ్సీ మంద వేణుగోపాల్, వేముల వెంకటేశం, ఎముల దేవేందర్‌రెడ్డి, మార్కెటింగ్ చైర్మన్ పరికిపండ్ల రాజు, గోక శ్రీనివాస్, శఠగోపం విశ్వనాథ్ పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో వ్యక్తి మృతి

నవతెలంగాణ-నస్పూర్



షార్ట్ సర్క్యూట్‌తో వ్యక్తి మృతి చెందిన సంఘటన నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని పటేల్ కాలనిలో చోటుచేసుకుంది. ఎస్ఐ రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. బెజ్జూర్ మండలానికి చెందిన నేర్పల్లి సంతోష్(37) గత పది సంవత్సరాలుగా ఒక బ్రిక్స్ కంపెనీలో పనిచేస్తున్నాడు. ఉదయం పని నిమిత్తం కరెంటు బోర్డు స్విచ్ వేయగా వైర్ తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

బొగ్గు బ్లాక్‌ల వేలంపాట నిలిపేయాలి

- సింగరేణి సంస్థకే బొగ్గు బ్లాక్‌లను కేటాయించాలి
- 3,4న చేపట్టే నిరసన కార్యక్రమాలను విజయవంత చేయాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు పైళ్ల ఆశయ్య

నవతెలంగాణ-మంచిర్యాల

కేంద్రంలోని బీజేపీ ,నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రకృతి సంపద, ప్రజల ఆస్తి అయిన బొగ్గు బ్లాక్‌లను వేలంపాట ద్వారా ప్రయివేట్ కార్పొరేట్ సంస్థలకు అప్పగించాలని నిర్ణయాన్ని నిలిపివేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు పైళ్ల ఆశయ్య, జిల్లా కార్యదర్శి సంకె రవి డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ హైదరాబాదులో బొగ్గు బ్లాక్‌ల వేలం పాట కార్యక్రమాన్ని నిర్వహించారని తెలిపారు. దీనిలో మంచిర్యాల జిల్లాలో శ్రావణపల్లి బొగ్గు బ్లాక్‌ను కూడా వేలం పాటలో పెట్టారని, ప్రధానమైన ఉపాధి అవకాశాలు చూపెట్టే బొగ్గు రంగంలో కొత్త గనులు రాకపోతే భవిష్యత్తులో మంచిర్యాల జిల్లాలోని నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చే అవకాశం లేదని అన్నారు. ప్రయివేటీకరణకు మొగ్గు చూపుతున్న బీజేపీ, మోడీ వైఖరిని నిరసిస్తూ ఈ నెల 3,4 తేదీల్లో నిరసన కార్యక్రమాలు చేయాలని అన్ని శాఖలు, కమిటీలు నిరసన కార్యక్రమంలో పాల్గొనాలని సీపీఐ(ఎం) మంచిర్యాల జిల్లా కమిటీ పిలుపునిస్తోందని అన్నారు. ఈ సమావేశాలో రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవి కుమార్, దాసరి రాజేశ్వరి, కనికరపు అశోక్, జి ప్రకాష్, ఏర్మా పున్నం, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, గుమస అశోక్, డి రంజిత్, శ్రీనివాస్, రాజారాం, చందు, నాయకులు రమణ, నాగరాజు గోపాల్ దేవదాసు, శ్రీకాంత్, తిరుపతి, సజ్జీవన్, సంకీర్తన్ పాల్గొన్నారు.



మంచిర్యాలలో..



జన్నారంలో..

జన్నారం : కేంద్రంలోని బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వం తను అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రకృతి సంపద, ప్రజల ఆస్తి అయిన బొగ్గు బ్లాక్‌లను వేలంపాట ద్వారా ప్రయివేటు కార్పొరేట్ సంస్థలకు అప్పగించాలని నిర్ణయం చేస్తుందని దీన్ని వెంటనే విరమించుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కనికరం అశోక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సీపీఐ(ఎం) మండల స్థాయి సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. బొగ్గు గనులపై కొత్త విధానాలు అమల్లోకి తీసుకురావడం కోసం కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ హైదరాబాదులో బొగ్గు బ్లాక్‌ల వేలం పాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. దీనిలో మంచిర్యాల జిల్లాలో శ్రావణపల్లి బొగ్గు బ్లాక్‌ను కూడా వేలం పాటలో పెట్టడం జరిగిందన్నారు. ఈ సమావేశాల్లో మండల కమిటీ సభ్యులు బుచ్చన్న, లింగన్న, లక్ష్మణ్ పాల్గొన్నారు.

మందమర్రి : నిరసనలకు కేంద్ర ప్రభుత్వం బొగ్గు బ్లాక్‌ల వేలం పాట నిర్ణయాన్ని వెనుక్కు తీసుకోకుంటే నిరవధిక సమ్మె చేయడానికి కూడా వెనుకాడబోమని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య హెచ్చరించారు. ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బొగ్గు బ్లాకులను వేలం వేయడం చాలా దుర్మార్గమని వెంటనే వేలం వేయడాన్ని వెనక్కి తీసుకోవాలని అన్నారు. బీజేపీ ప్రభుత్వం మొండిగా వేలం వేయడాన్ని నిరసిస్తూ ఈ నెల 5న శుక్రవారం కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించి నిరసన తెలిపి వినతిపత్రం ఇస్తామన్నారు. 8 నుండి 13వ తేది వరకు జీఎం కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తామన్నారు. ఈ నిరసనలకు కేంద్ర ప్రభుత్వం బొగ్గు వేలాన్ని వెనుకకు తీసుకోకుంటే నిరవధిక సమ్మె చేయడానికి కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమాన్ని సింగరేణి ఉద్యోగులు కార్మికులందరూ ఒక్కటై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ నాయకులు ఎండీ అక్బర్ అలి, బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీలు దాగం మల్లేష్, ఆంజనేయులు, వైస్ ప్రెసిడెంట్‌లు భీమనాధుని సుదర్శన్, ఇప్పకాయల లింగయ్య, జాయింట్ సెక్రటరీ కంది శ్రీనివాస్, సోమిశెట్టి రాజేశం, పి బాణయ్య, తిరుపతి, ఫిట్ సెక్రటరీలు శర్మ, గాండ్ల సంపత్, ఓదెలు, యాదవ్, కె శ్రీనివాస్, మినుగు లక్ష్మి, నారాయణ, కాంటాక్ట్ వర్కర్స్ నాయకులు జెట్టి మల్లయ్య, సుదర్శన్ రెడ్డి, ప్రభాకర్ పాల్గొన్నారు.



మందమర్రిలో..

శ్రీరాంపూర్ ఏరియాలో బొగ్గు ఉత్పత్తి 84 శాతం

నవతెలంగాణ-నస్పూర్



శ్రీరాంపూర్ ఏరియాలో జూన్ నెలలో 84 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు ఏరియా జీఎం సంజీవరెడ్డి పేర్కొన్నారు. సోమవారం జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్రీరాంపూర్ ఏరియాలో నిర్దేశించిన 5.34 లక్షల టన్నులకు గాను 4.49 లక్షల టన్నులు సాధించి 84 శాతం సాధించిందన్నారు. సింగరేణి బొగ్గు ఉత్పత్తి లోనే కాకుండా అన్ని రంగాల్లోనూ రాణిస్తుందన్నారు. గైర్హాజర్ కార్మికులు విధిగా ఉద్యోగం చేసుకుంటూ సంస్థ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని అన్నారు. ఓబి కాంట్రాక్టర్లు నూతన యంత్రాలను తీసుకు వస్తున్నారని రానున్న రోజుల్లో నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారుల సంఘం ఏరియా అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, డీజీఎం పర్సనల్ అరవిందరావు, డీజీఎం ఐఈడీ చిరంజీవులు, సీనియర్ పీఓ కాంతారావు పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగులకు స్క్రీనింగ్ క్యాంపులు

నవతెలంగాణ-నస్పూర్

కాంట్రాక్ట ఉద్యోగులకు సంబంధించి స్క్రీనింగ్ క్యాంపు ఏర్పాటుపై సోమవారం జీఎం కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాలులో ఏరియా అధికారులతో జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ డైరెక్టర్ పా ఆదేశాలనుసారం శ్రీరాంపూర్ ఏరియాలో పనిచేస్తున్న కాంట్రాక్ట ఉద్యోగులందరికీ స్క్రీనింగ్ క్యాంపులు పెట్టడం జరుగుతుందని, దీనికి సంబంధించిన అన్ని ఏర్పాట్లను సంబంధిత అధికారులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. కాంట్రాక్ట ఉద్యోగులకు వారి యొక్క ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఈ స్క్రీనింగ్ క్యాంపులు అలాగే గనులలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. హెచ్‌డీఎఫ్సీ బ్యాంక్ అందిస్తున్న ఇన్సూరెన్స్ స్కీం తదితర అంశాలను ఉద్యోగులందరికీ తెలియజేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం ఫైనాన్స్ మురళీధర్, ఏజెంట్లు ఏవీ రెడ్డి, గోపాల్ సింగ్, డీజీఎం పర్సనల్ పి అరవింద రావు, ఏరియా రక్షణాధికారి శ్రీధర్‌రావు, డీవై.సీఎంఓ డాక్టర్ పి రమేష్‌బాబు, వృత్తి శిక్షణా కేంద్రం కల్లూరి వెంకట రామారావు, ఇన్‌చార్జి డీజీఎం సివిల్ రాము, సెక్యూరిటీ ఆఫీసర్ మురళీమోహన్, వివిధ గనుల మేనేజర్లు సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

ఆదర్శ కళా సమితి ద్వారా ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-జన్నారం

మెదడుకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్న ఒక వ్యక్తికి జన్నారం పట్టణానికి చెందిన ఆదర్శ కళా సమితి సభ్యులు రూ.13,200 ఆర్థిక సహాయం అందించారు. మంగేలాకు చెందిన గంగాధర్ మెదడుకు సంబందించిన వ్యాధితో పలు ఆస్పత్రులలో చూపించిన నయం కాలేదు. దీంతో మనస్తాపానికి గురై గంగాధర్ తండ్రి శంకర్ ఇటీవల మరణించాడు. ఆదర్శ కళా సమితి సభ్యులు సోమవారం మంగేలాకు వెళ్లి గంగాధర్ కుటుంబానికి ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో ఆదర్శ కళా సమితి అధ్యక్షుడు లింగంపల్లి రాజలింగం, కందుకూరి ప్రశాంత్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా పట్టణ కాంగ్రెస్ నాయకుని జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-రామకృష్ణాపూర్

పట్టణ కాంగ్రెస్ నాయకులు, పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం గౌరవ అధ్యక్షుడు గాండ్ల సమ్మయ్య జన్మదిన వేడుకలను సోమవారం వారి స్వగృహంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు సూత్రాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి విజ్జగిరి శ్రీనివాస్, సంఘం సీనియర్ సభ్యులు తూముల రాజేశం, సందిళ్ళ శంకర్ పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు



నవతెలంగాణ-జైపూర్

సీసీ కెమెరాలు నిరంతరనిగా నేరాలను అదుపు చేస్తుందని భీమారం ఎస్ఐ రాములు అన్నారు. భీమారం మండల కేంద్రం ఆవుడం ఎక్స్ రోడ్‌లో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు సోమవారం పరిశీలించారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా వ్యాపార వర్తక సంఘాల ద్వారా ఆవుడం ఎక్స్ రోడ్లు 4 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిరంతర సీసీ కెమెరాలు నిఘాతో నేరస్తులను గుర్తించడం, నేరం జరిగిన తీరుని గుర్తించి నిందితులను పట్టుకోవచ్చునని తెలిపారు. ఇదేవిధంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు ఎవరు సహకరించిన పోలీసుల సహాయ సహకారం ఉంటుందని తెలిపారు.

డ్రైనేజీ నీటి ప్రవాహాన్ని అడ్డుకోవద్దు

నవతెలంగాణ-జైపూర్

డ్రైనేజీ నీరు నేరుగా వెళ్లిపోవాలి తప్పా నీటి పారకానికి ఏమాత్రం ఆటంకం కల్గించవద్దని స్థానిక ఎంపీడీఓ రాధరాథోడ్ హెచ్చరించారు. మండల కేంద్రంలో గల ఎస్సీ,ఎస్టీ కాలనీ రోడ్డులో డ్రైనేజీ నీటి ప్రవాహానికి అడ్డుకట్ట వేయడం ద్వార మురికి నీరు రోడ్డుపై పేరుకుపోయిందని తెలిపారు. స్థానిక ఎస్ఐ రాములు సహకారంతో మండల పంచాయతీ అధికారి బాపురావు, నీటి పారుదల శాఖ ఏఈ విద్యాసాగర్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి డ్రైనేజీ నీరు రోడ్డుపై నిలువకుండా జేసీబీ సహాయంతో నీరు నిల్వ కాకుండా అడ్డుకట్ట తొలగించినట్లు తెలిపారు. భవిష్యత్తులో సమస్య తలెత్తకుండా ముందుగా కచ్చా సైడ్రైన్ ఏర్పాటు చేసి పటిష్టమైన నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు..

ప్రభుత్వ పథకాల్లో లోపాలు సవరించాలి

- ఐద్వా జిల్లా గౌరవ అధ్యక్షురాలు దాసరి రాజేశ్వరి

నవతెలంగాణ-జైపూర్



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం(ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం)లో గల లోపాలను సవరించాలని ఐద్వా జిల్లా గౌరవ అధ్యక్షురాలు దాసరి రాజేశ్వరి అన్నారు. సోమవారం చెన్నూర్‌లో మహిళా సభ్యులతో సమావేశం నిర్వహించారు. మహాలక్ష్మి పథకం ద్వార కుటుంబ అవసరాల కోసం ప్రయాణాలు చేస్తున్న వారికి వివిధ పనులు చేసుకుంటున్న మహిళలకు వారి కుటుంబాలకు ఆర్థిక ప్రయోజనం చేకూరుతుంది. ఈ పథకం పెట్టడం ద్వార మహిళా లోకం హర్షిస్తున్నప్పటికీ ఇందులో గల లోపాలను సరి చేయాల్సిన అవసం ఎంతైనా ఉన్నదని సమావేశమైన మహిళలు అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో ప్రభుత్వ అధికారులు తగు విధంగా స్పందించి లోపాలను సరిదిద్దే విషయమై జిల్లా నుంచి ప్రభుత్వానికి నివేదించాల్సిన అవసరమని తెలిపారు. మహాలక్ష్మి పథకం అమలు చేస్తున్న క్రమంలో జిల్లా పరిధిలో సరిపడా బస్సులు నడపడం లేదని, మహిళలు అధికంగా కన్పించిన స్టాపుల్లో బస్సులు ఆపకపోవడం కన్పిస్తుందని తెలిపారు. బస్సుల్లో ప్రయాణిస్తున్న క్రమంలో బస్సు డ్రైవర్లు, కండక్టర్లు మహిళలను అవమానపర్చే విధంగా మాట్లాడటం గుర్తించాలని, మహిళలకు కెటాయించిన సీట్లలో పురుషులు కూర్చోని మహిళలను అగౌరవపర్చుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుమ్మ రేణుక, బోగె నాగజ్యోతి, కరీమా, రాతిపల్లి సంధ్య, సామల ఉమారాణి, సిడాం సమ్మక్క, బోయిరె రమాదేవి, జిమ్మిడి స్వరూప, శంకరమ్మ, జడల యామిని, బానక్క పాల్గొన్నారు.

ధాన్యం డబ్బులు కాజేశారని రైతుల ధర్నా



నవతెలంగాణ-జన్నారం

మండలంలోని బాదంపెల్లి, చింతలపెల్లి గ్రామాలకు చెందిన రైతుల యాసంగి వరి ధాన్యం డబ్బులు కాజేశారని సోమవారం పోన్కల్ పీఏసీఎస్ ఎదుట రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మండలంలోని పొనకల్ సహకార సంఘం పరిధి లో గత జనవరిలో చింతలపల్లె, బాదంపెల్లి గ్రామాలకు చెందిన 14 మంది రైతుల వద్ద నుంచి సుమారు 600 క్వింటాళ్ల వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా అమ్ముకున్నారు. కొనుగోలు కేంద్రం నిర్వాహకులు గందోరి రవి కొనుగోలు చేసి ధాన్యం డబ్బులను రైతుల బ్యాంక్ అకౌంట్‌లో వేయకుండా నిర్వహకులు రవి తనకు దగ్గరి వ్యక్తుల అకౌంట్‌లో జమచేసి సుమారు రూ.12 లక్షలు కాజేశాడని ఆరోపించారు. డబ్బులు ఎన్ని రోజులకు రాక పోవడంతో రైతులకు అనుమానం వచ్చి రవిని నిలదీయడంతో అసలు విషయం బయటపడిందని తెలిపారు. ఈ విషయం తెలిసి అప్పటికే కార్యాలయానికి వచ్చిన పీఏసీఎస్ ఆడిట్ ఆఫీసర్ రాథోడ్ బిక్కు రైతుల తో మాట్లాడారు. దీనిపై విచారణ జరిపి సంబంధిత వ్యక్తిపై చర్యలు తీసుకొని న్యాయం చేస్తామని హామీ నిచ్చారు. అయినప్పటికీ రైతులు శాంతించకుండా డబ్బులు కాజేయడంలో నిర్వహకులు రవి తోపాటు ఇందులో ప్రమేయం ఉన్న ఆఫీస్ సీఈఓ రాజన్నను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఐ రాజ వర్ధన్ సంఘటన స్థలానికి చేరుకొని రైతులతో మాట్లాడి వారి నచ్చజెప్పారు. కార్యక్రమంలో బాదం పెల్లి చింతలపల్లి గ్రామాలకు చెందిన రైతులు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలి

నవతెలంగాణ-నస్పూర్



బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. కమిషనరేటు పరిధిలోని మంచిర్యాల, జైపూర్, బెల్లంపల్లి, పెద్దపల్లి, గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలో జూలై 1 నుండి 31 వరకు నిర్వహించే ఆపరేషన్ ముస్కాన్‌లో పోలీస్ అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్ వివిధ డిపార్ట్మెంట్ అధికారులు, పోలీస్ శాఖా పరంగా ప్రతి డివిజన్ పరిధిలో ఒక ఎస్ఐ, నలుగురు సిబ్బందిని నియమించి టీంలు ఏర్పాటు చేసి అందరి సమన్వయంతో విధులు నిర్వర్తించి బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడం జరుగుతుందని తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో పని చేసి ముస్కాన్-ఎక్స్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని 18సంవత్సరాల లోపు తప్పిపోయిన/ వదిలివేయబడిన, వివిధ రకాల బాల కార్మికులు కిరాణ షాప్‌లలో, మెకానిక్ షాపులలో, హోటళ్లలో, వివిధ కంపనిల్లో పనిచేస్తూ, రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలు బాలకార్మికులుగా ఉన్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం, లేదా స్టేట్ హోమ్‌కు పంపించడం జరుగుతుంది. చిన్న పిల్లలతో ఎవరైనా బలవంతంగా బిక్షాటన, వెట్టి చాకిరీ చేయించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు నమోదు చేయడం జరుగుతుందని, పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలలో చిన్నపిల్లలతో పని చేపించే వారిపై నిత్యం నిఘా ఉంటుందని తెలిపారు. బాలల హక్కుల సంరక్షణ ద్వారానే సంపూర్ణ మానవ అభివృద్ధి సాధ్యమవుతుందని, ఆ దిశగా అధికారులు సమన్వయంతో పక్కా ప్రణాళిక రుపొందించుకోని బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేలా చర్యలు చేపడుతున్నామని సీపీ తెలిపారు. రామగుండము పోలీస్ కమిషనరేటు పరిధిలో ఎక్కడైనా బాల కార్మికులు పని చేస్తూ కనిపిస్తే 1098, డయల్ 100కు లేదా స్థానిక పోలీస్‌లకు సమాచారం అందించాలని ఈ ట్రోల్ ఫ్రీ నంబర్స్ 24 గంటలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. మంచిర్యాల సబ్ డివిజన్ ఇన్‌చార్జి ఎస్ఐ 9848815120, జైపూర్ సబ్ డివిజన్ ఇన్‌చార్జి ఎస్ఐ 9441122702, బెల్లంపల్లి సబ్ డివిజన్ ఇన్‌చార్జి ఎస్ఐ 9490435081, పెద్దపల్లి సబ్ డివిజన్ ఇన్‌చార్జి 8712656507, గోదావరిఖని సబ్ డివిజన్ ఇన్‌చార్జిగా 9885508894 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించగలరని తెలిపారు.

నూతన చట్టాలపై అవగాహన కల్గి ఉండాలి

నవతెలంగాణ-జైపూర్

భారత ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త చట్టాలతో నిర్ణీత గడువులో కేసుల విచారణ పూర్తికానుందని జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కొత్తగా అమలు చేయనున్న కొత్త చట్టాలను వెల్లడించారు. దేశభారతీయ న్యాయ సంహిత, భారతీయ నగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష అధినియం అను కొత్త చట్టాలు ఐపీసీ, సీఆర్, పీసీ చట్టాల స్థానంలో అమలులోకి వస్తున్నట్లు తెలిపారు. గతంలో గల 511 చట్టాల స్థానంలో 360 చట్టాలు అమలు చేయనుండగా కొత్తగా వచ్చిన చట్టాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగివుండాలని తెలిపారు. ఈ సమావేశంలో శ్రీరాంపూర్ సీఐ మోహన్, జైపూర్ ఎస్సై శ్రీధర్, వివిధ గ్రామాలకు చెందిన ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



BEFORE THE CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS, AT: ADILABAD
A.R.B.NO: 70/2024
SRINIDHI CHITS (HYDERABAD) PRIVATE LIMITED., Represented by its Foremen, Nirmal Branch, ...Disputant
AND
Gajjala Manikanta & Others ..Opponents

OP.No: 02. Addiga Divya Vani, D/o: Adellu, Age: 32 Years, Occu: Asst. Engineer (Electrical), Employee ID. 01072664, O/o. Asst. Engineer (Maint), 132/33, KV Sub-Station, TS Transco, Nizamabad, R/o: H.No. 1-102,, Vill; Talveda, Dist.Nirmal.
OP.No: 04. Badagarlolla Bheemesh, S/o: Poshetty, Age: 32 Years, Occu: Business, R/o: H.No. 2- 59/1, Kotlagaon, Mdl; Bhainsa, Dist. Nirmal.
TO.

Take Notice that the above dispute is filed against you and others for recovery of money, summon we issued on you, but you failed to received the same. The above dispute is posted on: **20-07-2024** for your appearance. On that day you have you appear in person at **11.00A.M.** Before the deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
Sd/-
Chit Arbitrator
Deputy Registrar Of Chits
Adilabad.

BEFORE THE CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS, AT: ADILABAD
A.R.B.NO: 192 / 2024
SRINIDHI CHITS (HYDERABAD) PRIVATE LIMITED., Represented by its Foremen, Adilabad Branch, ...Disputant
AND
Jaiswal Rajender & Others ....Opponents

OP.No: 05. Chawan Dileep, S/o. Kaniram, Age: 38 Years, Occ; Secondary Grade Teacher, Employee code; 1354964, O/o. ZPSS Deepaiguda, Mdl; Jainad, Dist. Adilabad, R/o: H.No. 3-54, Malang thanda, Narnoor, Dist. Adilabad.
TO.

Take Notice that the above dispute is filed against you and others for recovery of money, summon we issued on you, but you failed to received the same. The above dispute is posted on: **20-07-2024** for your appearance. On that day you have you appear in person at **11.00A.M.** Before the deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
Sd/-
Chit Arbitrator
Deputy Registrar Of Chits
Adilabad.

BEFORE THE CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS, AT: ADILABAD
A.R.B.NO: 187/2024
SRINIDHI CHITS (HYDERABAD) PRIVATE LIMITED., Represented by its Foremen, Adilabad Branch, ...Disputant
AND
Yalla Upender Reddy & Others ....Opponents

OP.NO: 01. Yalla Upender Reddy, S/o. Raja Bapu Reddy, Age: 40 Years, Occ; Contract Employee, R/o: H.No. 5-59, Kowta (B), Boath, Dist. Adilabad.
OP.No: 02. Nomula Navaneetha Kumar, S/o: Bapu Reddy, Age: 40 Years, Occu: School Assistant, Employee code; 1349470, O/o. Z.P.S.S. Sirikonda, Mdl: Ichoda, R/o: H.No. 9-288/6, Teachers colony, Adilabad.
TO.

Take Notice that the above dispute is filed against you and others for recovery of money, summon we issued on you, but you failed to received the same. The above dispute is posted on: 20-07-2024 for your appearance. On that day you have you appear in person at 11.00A.M. Before the deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
Sd/-
Chit Arbitrator
Deputy Registrar Of Chits
Adilabad.

BEFORE THE CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS, AT: ADILABAD
A.R.B.NO: 186/2024
SRINIDHI CHITS (HYDERABAD) PRIVATE LIMITED., Represented by its Foremen, Adilabad Branch, ...Disputant
AND
Athram Shashikala & Others ...Opponents

OP.No: 02. Madavi Laxmibai, D/o. Ramchander, Age: 41 Years, Occ; School Asst., Employee code; 1347130, O/o. Head Master, Govt. A.H.S. (G) Narsapur-B, Mdl; Utnoor, Dist. Adilabad, R/o: H.No.3-252, Narsapur-B, Mdl; Utnoor, Dist. Adilabad,
OP.No: 03. Chawhan Vilas, S/o. Ram Singh, Age: 50 Years, Occ; School Asst., Employee code; 1346349, O/o. Head Master, Govt. A.H.S. (G) Narsapur-B, Mdl; Utnoor, Dist. Adilabad, R/o: H.No.11, Eshwar Nagar, Indervelly, Dist. Adilabad.
OP.No: 04. Madavi Mothiram, S/o. Kaniram, Age: 43 Years, Occ; School Asst., Employee code; 1346979, O/o. Head Master, Govt. A.H.S. (G) Narsapur-B, Mdl; Utnoor, Dist. Adilabad, R/o: H.No.4-6/4, Near Forest office, Main road, Indervelly, Dist. Adilabad.
TO.

Take Notice that the above dispute is filed against you and others for recovery of money, summon we issued on you, but you failed to received the same. The above dispute is posted on: **20-07-2024** for your appearance. On that day you have you appear in person at **11.00A.M.** Before the deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
Sd/-
Chit Arbitrator
Deputy Registrar Of Chits
Adilabad.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS, AT: ADILABAD
A.R.B.NO: 426 / 2022
SRINIDHI CHITS (HYDERABAD) PRIVATE LIMITED., Represented by its Foremen, Mancherial Branch, ...Disputant
AND
Naliveti Mahesh & Others ...Opponents

OP.No: 04. Joola Srinivas, S/o:Posham, Age: 41 years, Occu: Haulage Operator, Employee No. 01237341, O/o. The Singareni Colleries Company Ltd., SRP3 Incline, Srirampur Area, R/o. Q.No. D-436, 1st zone, Mandamarri, Dist. Mancherial.
OP.No: 05. Sagarla Sampathi, S/o:Ramakistaiah, Age: 53 years, Occu: Haulage Operator, Employee No. 02310493, O/o. The Singareni Colleries Company Ltd., Kasipeta, Mandamarri Area, R/o. H.No.5-54, Bharath colony, Somagudem, Bellampalli.
TO.

Take Notice that the above dispute is filed against you and others for recovery of money, summon we issued on you, but you failed to received the same. The above dispute is posted on: **20-07-2024** for your appearance. On that day you have you appear in person at **11.00A.M.** Before the deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
Sd/-
Chit Arbitrator
Deputy Registrar Of Chits
Adilabad.

BEFORE THE CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS, AT: ADILABAD
A.R.B.NO: 68/2024
SRINIDHI CHITS (HYDERABAD) PRIVATE LIMITED., Represented by its Foremen, Mancherial Branch, ...Disputant
AND
Kadari Srinivas & Others ...Opponents

OP.No: 01. Kadari Srinivas, S/o. Papaiah, Age: 43 Years, Occ; Business, R/o. H.No.18-2-2, Addaguntapalli, Godavarikhani, Dist. Peddapalli.
OP.No: 02. Aerevelli Ramesh, S/o. Ramulu, Age: 56 Years, Occ: General Mazdoor, Employee No; 00978693, O/o. The Singareni Colleries Company Ltd., GDK 2 Incline, Ramagundam I Area, R/o. H.No.16-10-365, Kalyan Nagar, Godavarikhani, Dist. Peddapalli.
OP.No: 03. Kompalli Lingaiah, S/o. Ellaiah, Age: 56 Years, Occ: Trammer, Employee No; 01227582, O/o. The Singareni Colleries Company Ltd., GDK 2 Incline, Ramagundam I Area, R/o. H.No.9-2-157, Vittal Nagar, Godavarikhani, Dist. Peddapalli.
OP.No: 04. Chetty Srinivasa Rao, S/o. Appaiah, Age: 50 Years, Occ: Trammer, Employee No; 0099985, O/o. The Singareni Colleries Company Ltd., GDK 2 Incline, Ramagundam I Area, R/o. Q.No.T2-1367, Thilaknagar down, Jawahar Nagar, Godavarikhani, Dist. Peddapalli.
OP.No: 05. Donthula Raj Kumar, S/o. Shankaraiah, Age: 31 Years, Occ: Junior Lineman, Employee No: 40009486, O/o. Division Electrical Engineer, Operation, TSNPDCL, Nirmal, R/o. H.No.1-25, Vill; Pothepally, Mdl; Luxettipet, Dist. Mancherial.
TO.

Take Notice that the above dispute is filed against you and others for recovery of money, summon we issued on you, but you failed to received the same. The above dispute is posted on: **20-07-2024** for your appearance. On that day you have you appear in person at **11.00A.M.** Before the deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
Sd/-
Chit Arbitrator
Deputy Registrar Of Chits
Adilabad.

BEFORE THE CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS, AT: ADILABAD
A.R.B.NO: 71/2024
SRINIDHI CHITS (HYDERABAD) PRIVATE LIMITED., Represented by its Foremen, Nirmal Branch, ...Disputant
AND
Namolla Srikanth & Others ...Opponents

OP.NO: 01. Namolla Srikanth, S/o: Muthanna, Age: 31 Years, Occu: Business, R/o: H.No. 1-2-194, Battigally, Bhainsa, Dist. Nirmal.
OP.No: 02. Tekam Jangu, S/o: Ramu, Age: 52 Years, Occu: Police Constable-2262, Employee code; 1306413, O/o. Station House Officer, Police Station, Bhainsa, R/o: H.No. 01, Vill; Saleguda, Mdl; Utnoor, Dist. Adilabad.
OP.No: 03. Dadellu Rajeshwar, S/o: Pentaji, Age: 36 Years, Occu: Business, R/o: H.No. 3-10, Vill; Hampoli, Mdl;Bhainsa, Dist. Nirmal.
OP.No: 04. Soppariwar Ganesh, S/o: Bhumanna, Age: 45 Years, Occu: Secondary Grade Teacher, Employee code; 1322572, O/o. Mandal Educational Officer, Bhainsa, R/o: H.No. 1-1-11/1, Ganesh Galli, Bhainsa, Dist. Nirmal.
OP.No: 05. Mulka Ganga Laxmi, W/o: Shankar, Age: 45 Years, Occu: Business, R/o: H.No. 3-4- 99, Kisan Gally, Bhainsa, Dist. Nirmal.
OP.No: 06. Ravula Naresh, S/o: Lingaiah, Age: 36 Years, Occu: Fireman, Employee code; 1352922, O/o. Station Fire Officer, Bhainsa, R/o: H.No. 2-49, Vill; Temburni, Post; Gundampally, Mdl; Narsapur (G), Dist. Nirmal.
TO.

Take Notice that the above dispute is filed against you and others for recovery of money, summon we issued on you, but you failed to received the same. The above dispute is posted on: **20-07-2024** for your appearance. On that day you have you appear in person at **11.00A.M.** Before the deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
Sd/-
Chit Arbitrator
Deputy Registrar Of Chits
Adilabad.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS, AT: ADILABAD
A.R.B.NO: 66/2024
SRINIDHI CHITS (HYDERABAD) PRIVATE LIMITED., Represented by its Foremen, Adilabad Branch, ...Disputant
AND
Balavantapu Praveen Kumar & Others ...Opponents

OP.No: 02. Gurrala Thriupathi, S/o. Shankar, Age: 37 Years, Occ; Asst. Executive Engineer, Employee code; 1354126, O/o. Executive Engineer, I & CADD, Irrigation Division No.2, Adilabd, R/o: H.No. 2-15, Kasipet, Tandur, Dist. Adilabad.
OP.No: 03. Sadat Shaik, S/o. Vali, Age: 46 Years, Occ; Asst. Executive Engineer, Employee code; 1354355, O/o. Executive Engineer, I & CADD, Irrigation Division No.2, Adilabd, R/o: H.No. 1-7- 100/1/F6, Plot No. 25, 26, Mahalaxmi Enclave, Road No.3, Reddy Enclave temple, Alwal, Secunderabad.
OP.No: 04. Danuka Praneeth, S/o. Kamalakar, Age: 37 Years, Occ; Asst. Executive Engineer, Employee code; 1354127, O/o. Asst. Executive Engineer, I & CADD, Mancherial, R/o: H.No. 12- 815, Reddy colony, Adilabad.
OP.No: 05. Pedduri Venkatesham, S/o. Bakkaiah, Age: 47 Years, Occ; Asst. Executive Engineer, Employee code; 1348696, O/o. Executive Engineer, Irrigation Division No.2, Adilabd, R/o: H.No. 1-30/1, Velgatoor, Dist. Jagtial.
TO.

Take Notice that the above dispute is filed against you and others for recovery of money, summon we issued on you, but you failed to received the same. The above dispute is posted on: **20-07-2024** for your appearance. On that day you have you appear in person at **11.00A.M.** Before the deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
Sd/-
Chit Arbitrator
Deputy Registrar Of Chits
Adilabad.

BEFORE THE CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS, AT: ADILABAD
A.R.B.NO: 182/2024
SRINIDHI CHITS (HYDERABAD) PRIVATE LIMITED., Represented by its Foremen, Adilabad Branch, ...Disputant
AND
Chavan Bhaskar & Others ...Opponents

OP.No: 01. Chavan Bhaskar, S/o. Fakeer Chand, Age: 42 Years, Occ; Business, R/o: H.No. 1-26, Udanayak thanda, Yenda, Utnoor, Dist. Adilabad.
OP.No: 02. Jadhav Ganesh, S/o. Muniram, Age: 50 Years, Occ; Secondary Grade Teacher, Employee code; 1347065, O/o. Head Master, ZPSS, Thadihadapnoor, Mdl; Narnoor, Dist. Adialabad, R/o: H.No. 1-87, Tadihadapnur, Narnoor, Dist. Adilabad.
OP.No: 04. Ade Shivaji, S/o. Mangthya, Age: 54 Years, Occ; Secondary Grade Teacher, Employee code; 1346631, O/o. Head Master, Govt. TWPS Kamalpet, Mdl; Utnoor, R/o: H.No. 2-63, Subhash Nagar, Utnoor, Dist. Adilabad.
OP.No: 05. Rathod Latha, W/o. Bhaskar, Age: 37 Years, Occ; Secondary Grade Teacher, Employee code; 1355427, O/o. Head Master, ZPSS, Thadihadapnoor, Mdl; Narnoor, Dist. Adilabad, R/o: H.No. 1-26, Udanayak thanda, Yenda, Utnoor, Dist. Adilabad.
TO.

Take Notice that the above dispute is filed against you and others for recovery of money, summon we issued on you, but you failed to received the same. The above dispute is posted on: **20-07-2024** for your appearance. On that day you have you appear in person at **11.00A.M.** Before the deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
Sd/-
Chit Arbitrator
Deputy Registrar Of Chits
Adilabad.

BEFORE THE CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS, AT: ADILABAD
A.R.B.NO: 176/2024
SRINIDHI CHITS (HYDERABAD) PRIVATE LIMITED., Represented by its Foremen, Nirmal Branch, ...Disputant
AND
Illandula Vanapala Chary & Others ...Opponents

OP.No: 01. Illandula Vanapala Chary, S/o: Anjaneyulu, Age: 32 Years, Occu: Business, Shiva Medical Agencies, Nirmal, R/o: 1-37, Vill; Dharmaji pet, Mdl; Kadam, Dist.Nirmal.
OP.No: 02. Elakushi Venkatesh, S/o: Ganganna, Age: 33 Years, Occu: Track MNTR, Employee No: 2441G151119, O/o. South Central Railways, Karimnagar, R/o: H.No. 2-64, Vill; Belal, Mdl; Kadam, Dist. Nirmal.
OP.No: 03. Yellula Anil Kumar, S/o: Gangadhar, Age: 34 Years, Occu: Business, Sri Durga Pharmaceuticals Distributors, Nirmal, R/o: H.No. 5-11-5-1/63/1, Priyadarshini Nagar, Nirmal.
OP.No: 04. Adepu Santosh, S/o: Shanker Babu, Age: 35 Years, Occu: Extension Officer, Employee code; 1347880, O/o. Mandal Parishad Development Officer, MPP Indervelly, R/o: H.No. 3-3-111, Bangalpet, Nirmal.
OP.No: 05. Pettem Sateesh Kumar, S/o: Lingaiah, Age: 32 Years, Occu: Police Constable (AR), Employee code; 1355896, O/o. AR POLICE, ADILABAD, R/o: H.No. 3-65, Vill; Pandvapur, Mdl; Kaddam, Dist. Nirmal.
TO.

Take Notice that the above dispute is filed against you and others for recovery of money, summon we issued on you, but you failed to received the same. The above dispute is posted on: **20-07-2024** for your appearance. On that day you have you appear in person at **11.00A.M.** Before the deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
Sd/-
Chit Arbitrator
Deputy Registrar Of Chits
Adilabad.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS, AT: ADILABAD
A.R.B.NO: 69/2024
SRINIDHI CHITS (HYDERABAD) PRIVATE LIMITED., Represented by its Foremen, Mancherial Branch, ...Disputant
AND
Andhe Thirupathi & Others ...Opponents

OP.No: 01. Andhe Thirupathi, S/o. Komuraiah, Age: 47 Years, Occu: Business, R/o. H.No. 28-3- 234/3, Caltex area, Bellampalli, Dist. Mancherial.
OP.No: 02. Narineni Rajesh Mallal Rao, S/o. Mallal, Rao Venkat Rao, Age: 41 Years, Occu: Business, R/o. H.No. 2-1, Budhakalan, Bellampalli, Dist. Mancherial.
OP.No: 03. Sunke Anjaneyulu, S/o: Lingaiah, Age: 51 Years, Occu: EP Opearator, Employee No. 02890728, O/o. The Singareni Colleries Company Ltd., N.C.W.A. GDK OC III, Ramagundam II Area, R/o. Q.No. SC2-34, Bus stand colony, Godavarikhani, Dist. Peddapalli.
OP.No: 04. Ande Radhakrishna, S/o: Ramchander, Age: 47 Years, Occ: Survey Mazdosor, Employee No. 02898409, O/o. The Singareni Colleries Company Ltd., N.C.W.A. Khairagura OC, BPA Bellampalli Area, R/o. H.No. 16-1-80/2, Ramalayam Area, Bellampalli, Dist. Mancherial.
OP.No: 05. Ande Ramaswamy, S/o: Komuraiah, Age: 45 Years, Occu: School Assistant, Employee code; 1333795, O/o. ZPSS Akenapally, Mdl; Bellampalli, R/o. H.No. 28-3-234/3, Caltex area, Bellampalli, Dist. Mancherial.
OP.No: 06. Karath Chandrashekar, S/o: Bhagvan Rao, Age: 45 Years, Occu: School Assistant, Employee code; 1349928, O/o. ZPHS Bheemini, Mdl; Bheemini, Dist. Mancherial, R/o. H.No. 14- 2-131, Bellampalli Basthi, Bellampalli, Dist. Mancherial.
TO.

Take Notice that the above dispute is filed against you and others for recovery of money, summon we issued on you, but you failed to received the same. The above dispute is posted on: **20-07-2024** for your appearance. On that day you have you appear in person at **11.00A.M.** Before the deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
Sd/-
Chit Arbitrator
Deputy Registrar Of Chits
Adilabad.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS, AT: ADILABAD
A.R.B.NO: 62/2024
SRINIDHI CHITS (HYDERABAD) PRIVATE LIMITED., Represented by its Foremen, Adilabad Branch, ...Disputant
AND
Rathod Govind & Others ...Opponents

OP.No: 01. Rathod Govind, S/o. Sakaram, Age: 46 Years, Occ; Agriculture, R/o: H.No. 5-42, Sakaramguda, Karameri, Dist. Kumrambheem Asifabad.
OP.No: 02. Jadhav Sangeetha, W/o. Devidas, Age: 44 Years, Occ; Secondary Grade Teacher, Employee code; 0262528, O/o. ZPSS Thiryani, Dist.Kumrambheem Asifabad, R/o: H.No. 14-10/1, Near Ram Mandir, Old Utnoor, Dist. Adilabad.
OP.No: 03. Rathod Shailender, S/o. Thavu, Age: 42 Years, Occ; School Asst., Employee code; 1346537, O/o. Govt. Ashram High school, Marlawai, Mdl; Jainoor, Dist.Kumrambheem Asifabad, R/o: H.No. 3-15, Bheempur, Mdl; Narnoor, Dist. Adilabad.
OP.No: 04. Jadhav Sathyapal, S/o. Uttam, Age: 40 Years, Occ; Secondary Grade Teacher, Employee code; 1347020, O/o. ZPSS Salewada-K, Utnoor, R/o: H.No. 1-11, Mallangi, Kothapalli, Dist. Adilabad.
OP.No: 05. Chikram Jugadi Rao, S/o. Malku, Age: 55 Years, Occ; Secondary Grade Teacher, Employee code; 1346972, O/o. Govt. Ashram High school (G), Rasimetta, Mdl; Jainoor, Dist.Kumrambheem Asifabad, R/o: H.No. 1-124, Lakkaram, Utnoor, Dist. Adilabad.
TO.

Take Notice that the above dispute is filed against you and others for recovery of money, summon we issued on you, but you failed to received the same. The above dispute is posted on: **20-07-2024** for your appearance. On that day you have you appear in person at **11.00A.M.** Before the deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
Sd/-
Chit Arbitrator
Deputy Registrar Of Chits
Adilabad.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS, AT: ADILABAD
A.R.B.NO: 190/2024
SRINIDHI CHITS (HYDERABAD) PRIVATE LIMITED., Represented by its Foremen, Adilabad Branch, ...Disputant
AND
Saini Sreenivas & Others ...Opponents

OP.No: 01. Saini Sreenivas, S/o. Narsinga Rao, Age: 47 Years, Occ; Business, R/o: H.No. 7-7- 1315, Bhukthapur, Adilabad.
OP.No: 02. Yenuganti Vinayak, S/o. Keshav Rao, Age: 47 Years, Occ; Language Pandit., Employee code; 1330010, O/o. ZPSS Echoda, Dist. Adilabad, R/o: H.No. 26, MIG-I, Zone-II, New Housing board colony, Adilabad.
OP.No: 03. Dade Dharma Rani, D/o. Rama Rao, Age: 50 Years, Occ; Divisional Panchayat Officer, Employee code; 1329603, O/o. Divisional Panchayat Office, Adilabad, R/o: H.No. 1-2- 54/4/18/9/1, Gandhewarthota, Shanthinagar, Adilabad.
OP.No: 04. Gopi Ajay Kumar, S/o:Naryana, Age: 46 years, Occu: Police Constable-civil, Employee No. 1304748, O/o. Station House Officer, Police Station, Adilabad (Rural), R/o. H.No. 4-6-186, Bhukthapur, Adilabad.
OP.No: 05. Saini Narsing Rao, S/o. Devanna, Age: 73 Years, Occ; Pensioner, R/o: H.No. 7-7- 1315, Bhukthapur, Adilabad.
OP.No: 06. Merugu Srikanth, S/o. Gangadhar, Age: 47 Years, Occ; Pharmacist, Employee code; 1306843, O/o. Medical Officer, PHC Gimma, Mdl; Jainad, Dist. Adilabad, R/o: H.No. H.No.9-283, Teachers colony, Adilabad.
TO.

Take Notice that the above dispute is filed against you and others for recovery of money, summon we issued on you, but you failed to received the same. The above dispute is posted on: **20-07-2024** for your appearance. On that day you have you appear in person at **11.00A.M.** Before the deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
Sd/-
Chit Arbitrator
Deputy Registrar Of Chits
Adilabad.

BEFORE THE CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS, AT: ADILABAD
A.R.B.NO: 61/2024
SRINIDHI CHITS (HYDERABAD) PRIVATE LIMITED., Represented by its Foremen, Adilabad Branch, ...Disputant
AND
Jatoth Ashwin Kumar & Others ...Opponents

OP.No: 01. Jatoth Ashwin Kumar, S/o. Karam Chand, Age: 43 Years, Occ; Secondary Grade Teacher, Employee code; 1346219, Oo. MPUPS Pedda Ganagapoor, Utnoor, Dist.Adilabad, R/0: H.No. 1-129/A, Lingapur, Kumrambheem Asifabad.
OP.No: 02. Chowan Devidas, S/o. Poma, Age: 49 Years, Occ; Language Pandit, Employee code; 1345602, O/o. ZPSS Muthnur, Mdl; Indravelly, Dist.Adilabad, R/o: H.No. 1-42, Lingapur, Kumrambheem Asifabad.
OP.No: 03. Chavam Aravind, S/o. Jaivanth Rao, Age: 47 Years, Occ; Hindi Pandit, Employee code; 1313211, O/o. ZPSS Salewada-K, Utnoor, R/o: H.No. 1-46/1, Lingapur, Kumrambheem Asifabad.
OP.No: 04. Rathod Pramod, S/o. Baliram, Age: 43 Years, Occ; Secondary Grade Teacher, Employee code; 1346176, O/o. ZPSS Narnoor, Dist.Adilabad, R/o: H.No. 1-53, Mahagaon, Narnoor, Dist. Adilabad.
OP.No: 05. Pawar Ashok, S/o. Sreeram, Age: 53 Years, Occ; Secondary Grade Teacher, Employee code; 1315875, O/o. ZPSS Yendra, Mdl; Utnoor, Dist.Adilabad, R/o: H.No. 14-158/1, Old Utnoor, Dist. Adilabad.
TO.

Take Notice that the above dispute is filed against you and others for recovery of money, summon we issued on you, but you failed to received the same. The above dispute is posted on: **20-07-2024** for your appearance. On that day you have you appear in person at **11.00A.M.** Before the deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
Sd/-
Chit Arbitrator
Deputy Registrar Of Chits
Adilabad.

BEFORE THE CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS, AT: ADILABAD
A.R.B.NO: 63/2024
SRINIDHI CHITS (HYDERABAD) PRIVATE LIMITED., Represented by its Foremen, Adilabad Branch, ...Disputant
AND
Kendre Govind & Others ..Opponents

OP.No: 01. Kendre Govind, S/o. Hariba, Age: 46 Years, Occ; Business, R/o: H.No. 4-7/1, Main Road, Indervelly, Dist. Adilabad.
OP.No: 02. Pusham Namdev, S/o. Jaithu, Age: 37 Years, Occ; Secondary Grade Teacher, Employee code; 1352271, O/o. Head Master, ZPSS Muthnoor, Mdl; Indervelly, Dist. Adilabad, R/o: H.No. 5-1, Adaguda, Narsapur (B), Mdl; Utnoor, Dist. Adilabad.
OP.No: 03. Madavi Mothiram, S/o. Kaniram, Age: 43 Years, Occ; School Asst., Employee code; 1346979, O/o. Head Master, Govt. A.H.S. (G) Narsapur-B, Mdl; Utnoor, Dist. Adilabad, R/o: H.No.4-6/4, Near Forest office, Main road, Indervelly, Dist. Adilabad.
OP.No: 04. Pendur Laxmi, D/o. Gangaram, Age: 43 Years, Occ; School Asst., Employee code; 1346977, O/o. Head Master, Govt. A.H.S. (G) Narsapur-B, Mdl; Utnoor, Dist. Adilabad, R/o: H.No.10-21, Hanuman Nagar, Indervelly, Dist. Adilabad.
OP.No: 05. Madavi Laxmibai, D/o. Ramchander, Age: 41 Years, Occ; School Asst., Employee code; 1347130, O/o. Head Master, Govt. A.H.S. (G) Narsapur-B, Mdl; Utnoor, Dist. Adilabad, R/o: H.No.3-252, Narsapur-B, Mdl; Utnoor, Dist. Adilabad,
OP.No: 06. Suryawanshi Ganesh Kumar, S/o. Tulshiram, Age: 48 Years, Occ; School Asst., Employee code; 1304067, O/o. UPS Bhuktapur, Dist. Adilabad, R/o: H.No.4-16, Main Road, Indervelly, Dist. Adilabad.
TO.

Take Notice that the above dispute is filed against you and others for recovery of money, summon we issued on you, but you failed to received the same. The above dispute is posted on: **20-07-2024** for your appearance. On that day you have you appear in person at **11.00A.M.** Before the deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
Sd/-
Chit Arbitrator
Deputy Registrar Of Chits
Adilabad.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS, AT: ADILABAD
A.R.B.NO: 191 / 2024
SRINIDHI CHITS (HYDERABAD) PRIVATE LIMITED., Represented by its Foremen, Adilabad Branch, ...Disputant
AND
Balavantapu Praveen Kumar & Others ...Opponents

OP.NO: 01. Balavantapu Praveen Kumar, S/o. Sampath Kumar, Age: 35 Years, Occ; Asst. Executive Engineer, Employee code; 1355681, O/o. Executive Engineer, I & CADD, Irrigation Division No.2, Adilabd, R/o: Flat No. 206, Sri Sairam Residency, Opp; Varalaxmi wheel alignment, Dasnapur, Dist.Adilabad.
OP.No: 02. Thandra Srikanth, S/o. Mondaiah, Age: 35 Years, Occ; Asst. Executive Engineer, Employee code; 1355680, O/o. Dy. Executive Engineer, Irrigation Sub Division No.3, Utnoor, R/o: H.No. 9-107, Teegal pahad, Ramnagar, Mancherial.
OP.No: 03. Katkam Avinash, S/o. Ganganna, Age: 38 Years, Occ; Senior Asst., Employee code; 1316073, O/o. Irrigation Division No.2, Adilabad, R/o: H.No. 7-7-44/56/30, II nd floor, Vidyanagar, Adilabad.
OP.No: 04. Gurrala Thriupathi, S/o. Shankar, Age: 37 Years, Occ; Asst. Executive Engineer, Employee code; 1354126, O/o. Executive Engineer, I & CADD, Irrigation Division No.2, Adilabd, R/o: H.No. 2-15, Kasipet, Tandur, Dist. Adilabad.
OP.No: 06. Mantri Prathap, S/o. Rajanna, R/o: Age: 56 Years, Occ; Business, H.No. 2-5-710/23/2, Thirepelly, Adilabad.
TO.

Take Notice that the above dispute is filed against you and others for recovery of money, summon we issued on you, but you failed to received the same. The above dispute is posted on: **20-07-2024** for your appearance. On that day you have you appear in person at **11.00A.M.** Before the deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
Sd/-
Chit Arbitrator
Deputy Registrar Of Chits
Adilabad.

BEFORE THE CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS, AT: ADILABAD
A.R.B.NO: 189/2024
SRINIDHI CHITS (HYDERABAD) PRIVATE LIMITED., Represented by its Foremen, Adilabad Branch, ...Disputant
AND
Deepathi Sridhar & Others ...Opponents

OP.No: 01. Deepathi Sridhar, S/o. Balakrishna, Age: 42 Years, Occ; Home Guard-286, O/o. Reserved Inspector of Police, Home Guards, Adialabad, R/o: Black No. 15, Room No. 2, Police Head Quarters, Sanjay nagar, Adilabad.
OP.No: 02. Chate Bhagwath, S/o. Babu, Age: 50 Years, Occ; AR Head Constable-1485, Employee code; 1303773, 0/0. Duty Officer, AR Adilabad, R/o: H.No. 4-69, Patnapur, Janinoor, Komarambheem Asifabad.
OP.No: 03. Munde Vijay Kumar, S/o. Gnyanoba, Age: 49 Years, Occ; AR Head Constable-2670, Employee code; 1304556, O/o.Duty Officer, AR Adilabad, R/o: H.No. 3-168, Tailors colony, Adilabad.
OP.No: 05. Kondra Pochanna, S/o. Santenna, Age: 47 Years, Occ; Police Constable-2318, Employee code; 1304779, O/o. Duty Officer, AR Adilabad, R/o: H.No. 1-3-77, Near Saibaba temple, Shanthinagar, Adilabad.
TO.

Take Notice that the above dispute is filed against you and others for recovery of money, summon we issued on you, but you failed to received the same. The above dispute is posted on: **20-07-2024** for your appearance. On that day you have you appear in person at **11.00A.M.** Before the deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
Sd/-
Chit Arbitrator
Deputy Registrar Of Chits
Adilabad.

BEFORE THE CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS, AT: ADILABAD
A.R.B.NO: 67/2024
SRINIDHI CHITS (HYDERABAD) PRIVATE LIMITED., Represented by its Foremen, Adilabad Branch, ...Disputant
AND
Phad Nagesh & Others ...Opponents

OP.No: 01. Phad Nagesh, S/o. Bapu Rao, Age: 31 Years, Occ; Business, R/o: H.No. 6-35, Sai Nagar, Indravelly, Dist. Adilabad.
OP.No: 02. Mesram Ravindra, S/o. Indru, Age: 48 Years, Occ; LFL Head Master, Employee code; 1319641, Oo. Head Master, ZPSS Inderavelly, Dist. Adilabad, R/o: H.No. 1-128, Jatharla, Bazarhathnoor, Adilabad.
OP.No: 03. Pendoor Seetharam, S/o. Mahadhu, Age: 45 Years, Occ; Secondary Grade Teacher, Employee code; 1346029, O/o. Gaz. Head Master, ZPSS Salewada-K, Utnoor, R/o: H.No. 2-42, Rimma, Indervelli, Dist. Adilabad.
OP.No: 04. Madavi Mothiram, S/o. Kaniram, Age: 43 Years, Occ; Secondary Grade Teacher, Employee code; 1346979, O/o. Head Master, Govt. A.H.S. (G), Narsapur-B, Mdl; Utnoor, Dist. Adilabad, R/o: H.No. 4-614, Near Forest office, Inderavelly, Dist. Adilabad.
OP.No: 05. Pusham Namdev, S/o. Jaithu, Age: 37 Years, Occ; Secondary Grade Teacher, Employee code; 1352271, O/o. Head Master, ZPSS Muthnoor (Complex), Dist. Adilabad, R/o: H.No. 5-1, Adaguda, Narsapur (B), Indervelli, Dist. Adilabad.
TO.

Take Notice that the above dispute is filed against you and others for recovery of money, summon we issued on you, but you failed to received the same. The above dispute is posted on: **20-07-2024** for your appearance. On that day you have you appear in person at **11.00A.M.** Before the deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
Sd/-
Chit Arbitrator
Deputy Registrar Of Chits
Adilabad.

BEFORE THE CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS, AT: ADILABAD
A.R.B.NO: 185/2024
SRINIDHI CHITS (HYDERABAD) PRIVATE LIMITED., Represented by its Foremen, Adilabad Branch, ...Disputant
AND
Ganapathiwar Raju & Others ...Opponents

OP.No: 01. Ganapathiwar Raju, S/o. Ganesh, Age: 31 Years, Occ; Business Executive, Kapil Chits (Kakatiya) Pvt. Ltd., Adilabad, R/o: H.No. 3-57, Belagaon, Jainad, Dist. Adilabad.
OP.No: 02. Jaipathi Vishnuvardhan Raju, S/o. Narayana Raju, Age: 39 Years, Occ; Police Constable AR-2433, Employee code; 1351025, O/o. Motor Transport Officer, Adilabad, R/o: H.No. 7-7-44/59/1/1, Vidyanagar, Adilabad.
OP.No: 03. Sangem Venugopal, S/o. Rajeshwar, Age: 37 Years, Occ; Police Constable AR-2923, Employee code; 1307717, O/o. Reserve Inspector of Police, AR, Adilabad, R/o: H.No. 4-7-182, Vidyanagar, Adilabad.
TO.

Take Notice that the above dispute is filed against you and others for recovery of money, summon we issued on you, but you failed to received the same. The above dispute is posted on: **20-07-2024** for your appearance. On that day you have you appear in person at **11.00A.M.** Before the deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
Sd/-
Chit Arbitrator
Deputy Registrar Of Chits
Adilabad.

BEFORE THE CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS, AT: ADILABAD
A.R.B.NO: 425/2022
SRINIDHI CHITS (HYDERABAD) PRIVATE LIMITED., Represented by its Foremen, Mancherial Branch, ...Disputant
AND
Sajjanapu Sadanandam & Others ...Opponents

OP.No: 06. Sanke Shankar, S/o: Posham, Age: 54 years, R/o. H.No. 67-43, 1st zone, Mandamarri, Dist. Mancherial.
TO.

Take Notice that the above dispute is filed against you and others for recovery of money, summon we issued on you, but you failed to received the same. The above dispute is posted on: **20-07-2024.** for your appearance. On that day you have you appear in person at **11.00A.M.** Before the deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
Sd/-
Chit Arbitrator
Deputy Registrar Of Chits
Adilabad.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS, AT: ADILABAD
A.R.B.NO: 188/2024
SRINIDHI CHITS (HYDERABAD) PRIVATE LIMITED., Represented by its Foremen, Adilabad Branch, ...Disputant
AND
Jaipathi Vishnuvardhan Raju & Others ...Opponents

OP.No: 02. Rathod Surender, S/o. Rupchand, Age: 38 Years, Occ; School Assistant, Employee code; 1356644, O/o. Head Master, Govt. A.H.S. Gadiguda, Dist. Adilabad, R/o: H.No. 9-59/A, Beside Renuka matha temple, Sainagar Adilabad.
OP.No: 03. Somagari Karunakar, S/o. Satyanarayana, Age: 39 Years, Occ; Police Constable AR, Employee code; 1350990, O/o. Duty Officer, AR, Adilabad, R/o: H.No. 13-44, Saraswathi Nagar, Dhobi colony, Adilabad.
OP.No: 04. Nalimela Sathish, S/o. Keshav, Age: 41 Years, Occ; Police Constable AR, Employee code; 1307692, O/o. Duty Officer, AR, Adilabad, R/o: H.No. 1-58, Jamidi, Kapparla, Tamsi, Adilabad.
OP.No: 05. Jadhav Bal Singh, S/o. Lal sing, Age: 35 Years, Occ; Police Constable, Employee code; 1355939, O/o. Station House Officer, Police Station, Indervelly, R/o: H.No. 13-44, Saraswathi Nagar, Dhobi colony, Adilabad.
TO.

Take Notice that the above dispute is filed against you and others for recovery of money, summon we issued on you, but you failed to received the same. The above dispute is posted on: **20-07-2024** for your appearance. On that day you have you appear in person at **11.00A.M.** Before the deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
Sd/-
Chit Arbitrator
Deputy Registrar Of Chits
Adilabad.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS, AT: ADILABAD
A.R.B.NO: 183 / 2024
SRINIDHI CHITS (HYDERABAD) PRIVATE LIMITED., Represented by its Foremen, Adilabad Branch, ...Disputant
AND
Lahene Shiva Prasad & Others ...Opponents

OP.No: 01. Lahene Shiva Prasad, S/o. Bagavan, Age: 31 Years, Occ; Business, R/o: H.No. 6-31/5, Sai Nagar, Indervelly, Dist. Adilabad.
OP.No: 02. Mesram Ravindra, S/o. Indru, Age: 47 Years; Occ; LFL Head Master, Employee code; 1319641, O/o. Head Master, ZPSS Inderavelly, Dist. Adilabad, R/o: H.No. 1-128, Jatharla, Bazarhathnoor, Adilabad.
OP.No: 03. Pendoor Seetharam, S/o. Mahadhu, Age: 44 Years, Occ; Secondary Grade Teacher, Employee code; 1346029, O/o. Gaz. Head Master, ZPSS Salewada-K, Utnoor, R/o: H.No. 2-42, Rimma Dasnapur, Mdl; Indervelli, Dist. Adilabad.
OP.No: 04. Athram Shashikala, W/o. Mothiram, Age: 43 Years, Occ; Secondary Grade Teacher, Employee code; 1346360, O/o. Head Master, Govt. A.H.S. (G) Indervelly, Dist. Adilabad, R/o: H.No. 4-6/3, Near Forest office, Main road, Indervelly, Dist. Adilabad.
OP.No: 05. Pusham Namdev, S/o. Jaithu, Age: 37 Years, Occ; Secondary Grade Teacher, Employee code; 1352271, O/o. Head Master, ZPSS Muthnoor (Complex), Dist. Adilabad, R/o: H.No. 5-1, Adaguda, Narsapur (B), Mdl; Utnoor, Dist. Adilabad.
OP.No: 06. Madavi Mothiram, S/o. Kaniram, Age: 43 Years, Occ; School Asst., Employee code; 1346979, O/o. Head Master, Govt. A.H.S. (G) Narsapur-B, Mdl; Utnoor, Dist. Adilabad, R/o: H.No.4-6/4, Near Forest office, Main road, Indervelly, Dist. Adilabad.
TO.

Take Notice that the above dispute is filed against you and others for recovery of money, summon we issued on you, but you failed to received the same. The above dispute is posted on: **20-07-2024** for your appearance. On that day you have you appear in person at **11.00A.M.** Before the deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
Sd/-
Chit Arbitrator
Deputy Registrar Of Chits
Adilabad.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS, AT: ADILABAD
A.R.B.NO: 181/2024
SRINIDHI CHITS (HYDERABAD) PRIVATE LIMITED., Represented by its Foremen, Adilabad Branch, ...Disputant
AND
Buranapalli Vikas & Others ...Opponents

OP.No: 01. Buranapalli Vikas, S/o. Ganesh, Age: 36 Years, Occ; Business, R/o: H.No. 8-87, Ramnagar, Indervelly, Dist. Adilabad.
OP.No: 02. Pendur Laxmi, D/o. Gangaram, Age: 43 Years, Occ; School Asst., Employee code; 1346977, Oo. Head Master, Govt. A.H.S. (G) Narsapur-B, Mdl; Utnoor, Dist. Adilabad, R/o: H.No.10-21, Hanuman Nagar, Indervelly, Dist. Adilabad.
OP.No: 03. Madavi Laxmibai, D/o. Ramchander, Age: 41 Years, Occ; School Asst., Employee code; 1347130, O/o. Head Master, Govt. A.H.S. (G) Narsapur-B, Mdl; Utnoor, Dist. Adilabad, R/o: H.No.3-252, Narsapur-B, Mdl; Utnoor, Dist. Adilabad.
OP.No: 04. Athram Shashikala, W/o. Mothiram, Age: 43 Years, Occ; Secondary Grade Teacher, Employee code; 1346360, O/o. Head Master, Govt. A.H.S. (G) Indervelly, Dist. Adilabad, R/o: H.No. 4-6/3, Near Forest office, Main road, Indervelly, Dist. Adilabad.
OP.No: 05. Madavi Mothiram, S/o. Kaniram, Age: 43 Years, Occ; School Asst., Employee code; 1346979, O/o. Head Master, Govt. A.H.S. (G) Narsapur-B, Mdl; Utnoor, Dist. Adilabad, R/o: H.No.4-6/4, Near Forest office, Main road, Indervelly, Dist. Adilabad.
OP.No: 06. Pusham Namdev, S/o. Jaithu, Age: 37 Years, Occ; Secondary Grade Teacher, Employee code; 1352271, O/o. Head Master, ZPSS Muthnoor, Mdl; Indervelly, Dist. Adilabad, R/o: H.No. 5-1, Adaguda, Narsapur (B), Mdl; Utnoor, Dist. Adilabad.
TO.

Take Notice that the above dispute is filed against you and others for recovery of money, summon we issued on you, but you failed to received the same. The above dispute is posted on: **20-07-2024** for your appearance. On that day you have you appear in person at **11.00A.M.** Before the deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
Sd/-
Chit Arbitrator
Deputy Registrar Of Chits
Adilabad.

BEFORE THE CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS, AT: ADILABAD
A.R.B.NO: 184/2024
SRINIDHI CHITS (HYDERABAD) PRIVATE LIMITED., Represented by its Foremen, Adilabad Branch, ...Disputant
AND
Jadhav Prem Singh & Others ...Opponents

OP.No: 02. Jadhav Ganesh, S/o: Somla, Age: 39 Years, Occu: School Asst., Employee code; 1350259, Oo. ZPSS TM, Utnoor, Dist. Adilabad, R/o: H.No. 3-48, Ashapally, Nandu Naik thanda, Jainoor, Dist. K.B. Asifabad.
OP.No: 04. Rathod Ravinder, S/o: Thavu, Age: 41 Years, Occu: Secondary Grade Teacher, Employee code; 1347035, O/o. MPPS Kothaguda, Mdl; Utnoor, R/o: H.No. 3-21, Bheempur, Narnoor, Dist. Adilabad.
OP.No: 05. Pawar Ajay Singh, S/o: Heeraman, Age: 40 Years, Occu: School Asst., Employee code; 1345929, O/o. ZPHS Hasnapur, Mdl; Utnoor, Dist. Adilabad, R/o: H.No. 3-45, Sevadas Nagar, Near Jagadhamba temple, Utnoor, Dist. Adilabad.
OP.No: 06. Jadhav Dharam Singh, S/o: Thukaram, Age: 37 Years, Occu: Business, R/o: H.No. 3- 99, Ashapally, Nandu Naik thanda, Jainoor, Dist. K.B. Asifabad.
TO.

Take Notice that the above dispute is filed against you and others for recovery of money, summon we issued on you, but you failed to received the same. The above dispute is posted on: **20-07-2024** for your appearance. On that day you have you appear in person at **11.00A.M.** Before the deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
Sd/-
Chit Arbitrator
Deputy Registrar Of Chits
Adilabad.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS, AT: ADILABAD
A.R.B.NO: 65/2024
SRINIDHI CHITS (HYDERABAD) PRIVATE LIMITED., Represented by its Foremen, Adilabad Branch, ...Disputant
AND
Jadhav Sangeetha & Others .Opponents

OP.No: 01. Jadhav Sangeetha, W/o. Devidas, Age: 44 Years, Occ; Secondary Grade Teacher, Employee code; 0262528, O/o. ZPSS Thiryani, Dist.Kumrambheem Asifabad, R/o: H.No. 1-184, Lakkaram, Utnoor, Dist. Adilabad.
OP.No: 02. Jadhav Venkateshwar, S/o: Govind Rao, Age: 34 Years, Occu: Secondary Grade Teacher, Employee code; 1355615, O/o. Head Master, Govt. Ashram high school,Jhari, Mdl; Gudiguda, Dist. Adilabad, R/o: H.No. 2-23, Bhimapur, Narnoor, Dist. Adilabad.
OP.No: 03. Jadhav Aravind, S/o: Gulab Singh, Age: 36 Years, Occu: Secondary Grade Teacher, Employee code; 1355759, O/o. Head Master, A.H.S. (G) Ainoor, Mdl; Jainoor, Dist. Kumram Bheem Asifabad, R/o: Shyamanayak thanda, Hasnapur, Utnoor, Dist. Adilabad.
OP.No: 04. Jadhav Srinivas, S/o: Jaiwanth Rao, Age: 40 Years, Occu: Secondary Grade Teacher, Employee code; 1346170, O/o. Z.P.S.S. Narnoor, Mdl;Narnoor, Dist. Adilabad, R/o: H.No. 10-13/2, Old Utnoor, Dist. Adilabad.
OP.No: 05. Chikram Jugadi Rao, S/o. Malku, Age: 55 Years, Occ; Secondary Grade Teacher, Employee code; 1346972, O/o. Govt. Ashram High school (G), Rasimetta, Mdl; Jainoor, Dist.Kumrambheem Asifabad, R/o: H.No. 1-124, Lakkaram, Utnoor, Dist. Adilabad.
OP.No: 06. Pawar Devidas, S/o. Shyama, Age: 49 Years, Occ; LIC Agent, R/o: H.No. 14-10/1, Near Ram mandir, Utnoor, Dist. Adilabad.
TO.

Take Notice that the above dispute is filed against you and others for recovery of money, summon we issued on you, but you failed to received the same. The above dispute is posted on: **20-07-2024** for your appearance. On that day you have you appear in person at **11.00A.M.** Before the deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
Sd/-
Chit Arbitrator
Deputy Registrar Of Chits
Adilabad.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS, AT: ADILABAD
A.R.B.NO: 64/2024
SRINIDHI CHITS (HYDERABAD) PRIVATE LIMITED., Represented by its Foremen, Adilabad Branch, ...Disputant
AND
Pawar Devidas & Others ...Opponents

OP.No: 01. Pawar Devidas, S/o. Shyama, Age: 49 Years, Occ; LIC Agent, R/o: H.No. 14-10/1, Near Ram mandir, Utnoor, Dist. Adilabad.
OP.No: 02. Jadhav Hemanth, S/o. Chandru, Age: 53 Years, Occ; School Asst., Employee code; 1346385, O/o. Head Master, Govt. T.W.A.H.S. (Sports), K.B. Complex, Utnoor, Dist. Adilabad, R/o: H.No.13-1/1, Dwaraka Nagar, Old Utnoor, Utnoor, Dist. Adilabad.
OP.No: 03. Rathod Devidas, S/o. Hari, Age: 47 Years, Occ; Secondary Grade Teacher, Employee code; 1346165, O/o. Head Master, ZPSS Indervelly, Dist. Adilabad, R/o: H.No. 11-104, Vill; Eshwaranagar, Mdl; Indervelly, Dist. Adilabad.
OP.No: 04. Rathod Santosh, S/o. Seetharam, Age: 45 Years, Occ; Secondary Grade Teacher, Employee code; 1300541, O/o. Head Master, ZPSS Indervelly, Dist. Adilabad, R/o: H.No. 1-62, Vill; CH. Khanapoor, Mdl; Indervelly, Dist. Adilabad.
OP.No: 05. Jadhav Venkateshwar, S/o: Govind Rao, Age: 34 Years, Occu: Secondary Grade Teacher, Employee code; 1355615, O/o. Head Master, Govt. Ashram high school,Jhari, Mdl; Gudiguda, Dist. Adilabad, R/o: H.No. 1-1, Bhimapur, Mdl; Narnoor, Dist. Adilabad.
OP.No: 06. Jadhav Vijay Kumar, S/o. Bapu Rao, Age: 39 Years, Occ; Secondary Grade Teacher, Employee code; 1355611, O/o. Head Master, Govt. Ashram high school, Jhari, Mdl; Gudiguda, Dist. Adilabad, R/o: Shankar thanda, Hasnapur, Dist. Adilabad.
OP.No: 07. Rathod Govind, S/o. Sakaram, Age: 46 Years, Occ; Agriculture, R/o: H.No. 5-42, Sakaramguda, Karameri, Dist. Kumrambheem Asifabad.
TO.

Take Notice that the above dispute is filed against you and others for recovery of money, summon we issued on you, but you failed to received the same. The above dispute is posted on: **20-07-2024** for your appearance. On that day you have you appear in person at **11.00A.M.** Before the deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.
Sd/-
Chit Arbitrator
Deputy Registrar Of Chits
Adilabad.

ఈఎస్ఐ నూతన భవనం నిర్మించాలి

నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్



కాగజ్‌నగర్ పట్టణంలోని ఈఎస్ఐ ఆస్పత్రి భవనం శిథిలావస్థకు చేరిందని దాన్ని కూల్చి వేసి నూతన భవనం నిర్మించాలని కోరుతూ సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్ న్యూఢిల్లీలో కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖలో సహాయ మంత్రి శోభా కరంధ్లాజేకు వినతిపత్రం అందజేశారు. శిథిలావస్థకు చేరిన భవనంతో ప్రమాదం పొంచి ఉందని వెంటనే నూతన భవనం నిర్మించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రిని శాలువాతో సత్కరించారు.

పోడు భూములకు పట్టాలివ్వాలి

నవతెలంగాణ-ఉట్నూర్



గిరిజనులు సాగుచేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని సోమవారం ఐటీడీఏ కార్యాలయం ఎదుట గ్రామీణ పేదల సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నేతావత్ రాందాస్ మాట్లాడుతూ రైతులందరికీ రైతు పథకాన్ని అమలు చేయాలన్నారు. భూమి లేని నిరుపేదలకు, మూడు ఎకరాల భూమిని ఇవ్వాలన్నారు. రూ.2 లక్షల రుణమాఫీ ఒక దఫాలో చేయాలని అన్నారు. అన్ని రకాల వరి పంటకు బోనస్‌ను వెంటనే చెల్లించాలన్నారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, పింఛన్‌లను మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కిటికీల శంకర్, కార్మికులు పాల్గొన్నారు.

జిల్లాలో భూగర్భ జలాల పెంపుకు చర్యలు

- కలెక్టర్ అభిలాష అభినవ్



నవతెలంగాణ-నిర్మల్

జిల్లాలో భూగర్భ జలాల పెంపుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కేంద్ర జలశక్తి అభియాన్ డైరెక్టర్, నోడల్ అధికారి అనిత, జలశక్తి అభియాన్ సాంకేతిక అధికారి సుశాంత్ కుమార్ రాంతాలతో కలిసి ఆమె అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూగర్భ జలాల పెంపునకు అన్ని రకాల చర్యలను చేపట్టడం జరుగుతుందన్నారు. 'నారీ శక్తీ సే జల్ శక్తీ అనే ఇతివృత్తంతో భూగర్భ జలాలు సంరక్షించేందుకు ప్రణాళికలు చేశామన్నారు. జిల్లాలోని కడెం, స్వర్ణ, గడ్డెన్న వాగు ప్రాజెక్టులు, సదర్మాట్ బ్యారేజిల ఆయకట్టు, సాగు విస్తీర్ణం తదితర అంశాలను కేంద్ర అధికారులకు వివరించారు. బోరు బావుల వద్ద నీటి లభ్యతను పెంచేందుకు రీఛార్జ్ శాఫ్ట్ అనే అధునాతన పద్ధతిని వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలలో నీరు వృథా కాకుండా భూమిలోకి ఇంకే విధంగా ఇంకుడు గుంతలను ఏర్పాటు చేశామని వివరించారు. ఉపాధి హామీ పథకం పనుల ద్వారా గుంతలు తవ్వి నీటిని ఒడిసిపడుతున్నట్లు పేర్కొన్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతీ ఇంటికి శుద్ధమైన తాగు నీటిని అందిస్తున్నట్లు వివరించారు. జిల్లా స్థితిగతులను, భూగర్భ జలాలకు సంబంధించిన డీఆర్డీఓ, నీటిపారుదల, మిషన్ భగీరథ, భూగర్భ జల శాఖల వారీగా వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ వివరించారు. అనంతరం కేంద్ర జలశక్తి అభియాన్ డైరెక్టర్, నోడల్ అధికారి మాట్లాడుతూ జిల్లాలో భూగర్భ జలాల పెంపుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలు పెరిగేలా, భావి తరాలకు నీరు ఉండే విధంగా సంరక్షించాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డీఆర్డీఓ విజయలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, మిషన్ భగీరథ ఈఈ సందీప్, భూగర్భ జలాల డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస బాబు, పంచాయతీ రాజ్ ఈఈ శంకరయ్య, ఇరిగేషన్ ఈఈ లక్ష్మి, అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

ఆర్ఎంపీ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్స్ డే



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలో ఆర్ఎంపి సంఘం జిల్లా నాయకుడు రూప్నర్ రమేష్ ఆధ్వర్యంలో వైద్య దినోత్సవ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు ఆయన కూతురు వైద్యురాలు కీర్తిని పలువురు ఘనంగా సన్మానించారు. వైద్య వృత్తిలో మరింతగా రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీసీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మారుతి పటేల్, మెడికల్ దుకాణాల యజమానులు ప్రహ్లాద్ పాల్గొన్నారు.

శివాలయంలో చోరీ

నవతెలంగాణ-లోకేశ్వరం

మండల కేంద్రలోని లోకేశ్వర ఆలయంలో ఆదివారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చోరికి పాల్పడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దొంగలు గోడ దూకి ఆలయంలోకి చొరబడి హుండీని పగలగొట్టి అందులో నగదును ఎత్తుకెళ్లారు. ఇద్దరు దొంగలు చోరీకి పాల్పడుతున్న దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి. సుమారు రూ. 20 వేలకు పైగా నగదు ఉన్నట్లు భావిస్తున్నామని ఆలయ పురోహితుడు హనుముల్ తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు సోమవారం పోలీసులకు సమాచారం అందించగా ఏఎస్ఐ దిగంబర్ ఘటన స్థలానికి చేరుకుని సీసీ కెమెరాలను పరిశీలించారు. ఆలయ కమిటీ తెలిపిన వివరాల ప్రకారం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నమన్నారు.

మొక్కలను సంరక్షించడం అందరి బాధ్యత



నవతెలంగాణ-భైంసా

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి సంరక్షించాల్సిన అవసరం ఉందని భైంసా ఎంపీపీ ఎంఎ రజాక్ అన్నారు. సోమవారం మిర్జాపూర్ సమీపంలో పోలీస్ బెటాలియన్ క్యాంప్ ఆఫీస్ వద్ద వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ తమ ఇండ్లలో, పంట పొలాల్లో మొక్కలు నాటి భావితరాల కోసం పాటుపడాలన్నారు. వృక్ష సంపదను రక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో డీఎల్పీఓ మొజాం, ఎంపీడీఓ సుధాకర్‌రెడ్డి, ఎస్సై శ్రీనివాస్, ఏపీఓ శివలింగం, ఉపాధి హామీ టీఏలు సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన ఎంపీటీసీ

నవతెలంగాణ-సారంగాపూర్

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని సోమవారం ఎంపీటీసీ సామల పద్మ సందర్శించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 3వ తరగతి గదిలో స్లాబ్ ఉరుస్తుందని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రంలో తాగునీరు సమస్య ఉందని, మిషన్ భగీరథ నల్లను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా కరెంట్ లేదని అంగన్‌వాడీ టీచర్ ఎంపీటీసీ దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయంపై ఎంపీటీసీ పద్మ ఎంపీడీఓతో ఫోన్ చేసి మాట్లాడి సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

వైల్డ్‌లైఫ్ ఫారెస్టు తలపించేలా అర్బన్ పార్క్

- రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ
- మనమహోత్సవం మొక్కలు నాటిన సీతక్క
- రెస్క్యూ టీం పరికరాలను ప్రారంభం



మొక్కలు నాటుతున్న మంత్రి సీతక్క, కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ గౌస్ ఆలం, అధికారులు

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

మావల అర్బన్ పార్కులో పూర్తి వసతులను అందుబాటులోకి తీసుకువచ్చి ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం అందేలా చూస్తామని రాష్ట్ర మంత్రి సీతక్క తెలిపారు. సోమవారం 75వ వన మహోత్సవంలో భాగంగా మావలలోని హరితవనం, అర్బన్ పార్కులో మంత్రి మొక్కలు నాటారు. ఎమ్మెల్యేలు పాయల శంకర్, వెడ్మబొజ్జు, కలెక్టర్ రాజర్షి షా, డీఎఫ్ఓ ప్రశాంత్ పాటిల్‌లతో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు. ముందుగా మంత్రికి మావల పార్కులో అందుబాటులో ఉన్న వసతులను అధికారులు చూపించారు. లేక్ వ్యూ పాయింట్ వద్ద బైనాక్యులర్‌తో పరిసరాలను పరిశీలించారు. అనంతరం సఫారీలో పార్కును సందర్శించారు. ఈమేరకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ వన మహోత్సవంలో భాగంగా నలభై నాలుగు లక్షల మొక్కలు నాటేలా లక్ష్యం పెట్టుకున్నట్లు తెలిపారు. ఆయా శాఖల అధికారులు లక్ష్యాలను పూర్తి చేయాలనీ సూచించారు. రిజర్వు వైల్డ్ లైఫ్ ఫారెస్ట్‌లను తలపించేలా ఉన్న పార్కులో మరిన్ని వసతులు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. బోటింగ్ సౌకర్యం, మార్నింగ్ వాకర్స్ నడక సాధన చేసేలా ఏర్పాట్లు చేస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వాలు అమలు చేస్తున్న కార్యక్రమాలను విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ సైతం అమ్మ పేరున ఒక మొక్క నాటి ప్రకృతిని సంరక్షించాలని పిలుపునిచ్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐటీడీఏ పీఓ కుష్బు గుప్తా, ఎస్పీ గౌస్ ఆలం, డీఎస్పీ జీవన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ, బోరంచు శ్రీకాంత్ రెడ్డి, జడ్పీటీసీలు గోక గణేష్ రెడ్డి, అరుంధతి, మున్సిపల్ వైస్ చైర్మెన్ జహీర్ రంజానీ, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

రెస్క్యూ బృంద పరికరాల ప్రారంభం

విపత్తులు జరిగిన సమయంలో రెస్క్యూ బృంద సభ్యులు పూర్తి అప్రమత్తంగా ఉంటూ బాధితుల ప్రాణాలు కాపాడాలని, పరిస్థితులను ఎప్పటికపుడు అంచనా వేసుకుంటూ ముందడుగు వేయాలని మంత్రి సీతక్క సూచించారు. జిల్లాలో తొలి సారిగా పోలీసు శాఖ తరపున విపత్తు ప్రమాదల బృందాన్ని ఏర్పాటు చేయగా మావల పార్కులో సోమవారం మంత్రి రెస్క్యూ టీం పరికరాలను ప్రారంభించారు. ముందుగా రెస్క్యూ టీం సభ్యులు మంత్రికి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం ఎస్పీ గౌస్ ఆలం పరికరాల పని తీరును మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే వరదల కారణంగా ప్రజలు ప్రాణాలు కోల్పోకుండా రెస్క్యూ బృంద సభ్యులు విధులు నిర్వహించడం అభినందనీయమన్నారు. పోలీసు శాఖలోనే ఇరవై మందికి శిక్షణ ఇచ్చి బృందాన్ని ఏర్పాటు చేసుకున్నట్లు పేర్కొన్నారు. విపత్తు సమయంలో అప్రమత్తంగా వ్యవహరిస్తూ ప్రజలతో పాటు తమ ప్రాణాలను సైతం కాపాడుకోవాలని సూచించారు. అదేవిధంగా ఎస్పీ గౌష్ ఆలం మాట్లాడుతూ విపత్తు సమయంలో త్వరగా స్పందించేలా పోలీసు శాఖలోని 20 మందిని ఎంపిక చేసి శిక్షణ అందించినట్లు తెలిపారు. వర్షాకాలంలో ఎటువంటి విపత్తు వచ్చినా ఎదుర్కొనేందుకు డీడీఆర్ఎఫ్ బృందం సిద్ధంగా ఉందని తెలిపారు.



రెస్క్యూ టీం పరికరాలను ప్రారంభిస్తున్న మంత్రి సీతక్క, ఎమ్మెల్యేలు



బైనాక్యులర్‌తో పరిసరాలను చూస్తున్న మంత్రి సీతక్క

పసలేని సర్వసభ్య సమావేశం

- ఉపాధ్యాయులు సమయ పాలన పాటించడం లేదని ఎంపిపి ఆగ్రహం
- పలు సమస్యలపై తీర్మానం
- చివరి సమావేశం సందర్భంగా సభ్యులకు సన్మానం



సభ్యులను సత్కరించి జ్ఞాపికను అందించిన అధికారులు

నవతెలంగాణ-కెరమెరి

మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ పెందూర్ మోతీరాం అధ్యక్షత నిర్వహించిన చివరి సర్వసభ్య సమావేశం సాదాసీదాగా కొనసాగింది. కొత్తగా ఎలాంటి అభివృద్ధి పనులు మంజూరు కాకపోగా, గత సర్వ సభ్యవేశంలో సభ దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలు సైతం పరిష్కారం కాలేదు. ఈనెల 4 వరకు ఎంపీటీసీ సభ్యుల పదవీ కాలం పూర్తి కానుండగా సమావేశంలో సభ్యులు సైతం అయోమయానికి గురైనారు. 11 గంటలకు ప్రారంభం కావాల్సిన సమావేశం కోరం సభ్యులు హాజరు కాలేదు. దీంతో రెండు గంటలు ఆలస్యంగా ప్రారంభమైంది. సర్వ సభ్య సమావేశాన్ని ఎంపిడిఓ అంజత్ పాషా ప్రారంభించారు. ముందుగా వ్యవసాయ అధికారి ఏఓ గోపికాంత్ తమ నివేదికను చదివి వినిపించారు. ఆ తర్వాత మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులపై ఆయా శాఖల అధికారులు తమతమ నివేదికలను సమావేశంలో చదివి వినిపించారు. కెరమెరి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ మాట్లాడారు. కెరమెరి ఉన్నత పాఠశాలలో విద్యార్థులక(బాలురు)కు మూత్ర శాలలు లేకపోవడంతో రోడ్ల వెంబడి వెళ్తున్నారని సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చారు. ఓపెన్ మూత్రశాలల ఏర్పాటుకు కృషి చేయాలని విన్నవించారు. అన్ని పాఠశాలలకు పుస్తకాలు, ఏక రూప దుస్తులు పంపిణీ పూర్తి చేసినట్లు తెలిపారు. ఎంపీపీ కల్పించుకుని నిషాని, దేవుడుపల్లి, ఇందపూర్, గోండుగుడా, ఉమ్రి, అగర్వాడ, సాంగ్వి, నారాయణ్ గూడ, రంజీ గూడ, గౌరీతో పాటు పలు పాఠశాలల ఉపాధ్యాయులు సమయ పాలన పాటించడం లేదన్నారు. సమయ పాలన పాటించని ఉపాధ్యాయులను చూసి చూడనట్టు ఎందుకు వ్యవ హరిస్తున్నారని ప్రశ్నించారు. ఇన్‌చార్జి ఎంపీడీఓ మాట్లాడుతూ వర్షాకాలంలో నేపథ్యంలో ముందస్తు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మండలంలోని 31 గ్రామ పంచాయతీలల్లో పారిశుద్య పనులకు సంభందించిన కార్యాచరణ సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. వారం రోజుల్లో బ్లీచింగ్ పౌడర్‌తో పాటు ఇతర సామగ్రి రానున్నట్లు తెలిపారు. అదేవిధంగా జీపీ కార్యదర్శులు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం కెరమెరి ఎంపీటీసీ సభ్యుడు ఇఫ్తేకార్ అహ్మద్ మాట్లాడుతూ కెస్లాగూడ ప్రాజెక్టు కుడి కాల్వ పూర్తిగా చెత్త చెదారంతో నిండి పోయిందన్నారు. వర్షాలకు కాలువలో నీళ్లు నిల్వ ఉండడంతో విషకీటకాలతో ఎస్సీ కాలనీ, బీసీ వాడ, ఉదనాగర్ ప్రజలకు ప్రమాదం పొంచి ఉందని తెలిపారు. సంభందిత అధికారులు కాలువ పూడిక తీత పనులు చేపట్టాలని కోరారు. ఏపీఎం జగదీశ్వర్ తమ నివేదికను చదువుతుండగా అమ్మ ఆదర్శ పాఠశాలల ఎంపిక వివరాలపై సమాచారం లేదని ఎంపీపీ మోతీరాం, జడ్పీటీసీ ద్రుపత బాయి ప్రశ్నించారు.

ప్రజా సమస్యలపై స్పందించినపుడే గుర్తింపు

సర్పంచుల పదవీ కాలం పూర్తి నాటి నుండి 6 నెలల పాటు ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతుందని ప్రజల సమస్యలు ప్రష్కరించినపుడే అధికారులకు, ప్రజా ప్రతినిధులకు గుర్తింపు లభిస్తుందని ఎంపీపీ మోతీరాం, జడ్పీటీసీ ద్రుపత బాయి, వైస్ ఎంపీపీ అబుల్ కలాం అన్నారు. ఎంపీటీసీల పదవీ కాలం ఈనెల 4తో ముగియనుందని పేర్కొన్నారు. ఐదేండ్ల పాటు మండల పరిషత్తులో ఎలాంటి భేషజాలు లేకుండా పదవీ కాలాన్ని పూర్తి చేశామన్నారు. అనంతరం అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది ఎంపీపీ, జడ్పీటీసీ, వైస్ ఎంపీపీ, ఇతర సభ్యులను శాలువతో సన్మానించి, మెమెంటో అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ దత్తు ప్రసాద్ రావు, మోడీ హెచ్ఎం స్వర్ణలత, ఏపీఓ మల్లయ్య, పీఆర్ ఏఈ స్టీఫెన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ విశ్వేశ్వర్, ఎంపీటీసీలు కోట్నాక సకారం, భీంబాయి, కవిత పాల్గొన్నారు.

మోటార్ సైకిల్ పైనుంచి పడి వృద్ధురాలి మృతి

నవతెలంగాణ -ఖానాపూర్

ప్రమాదవశాత్తు మోటార్ సైకిల్ పైనుంచి పడి ఓ వృద్ధురాలు మృతి చెందిన ఘటన ఖానాపూర్ మండలంలోని పాత ఎల్లాపూర్‌లో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం మామడ గ్రామానికి చెందిన మేకల లక్ష్మి తన అల్లుడైన జంగా చంద్రయ్యతో కలిసి మోటార్ సైకిల్‌పై ఇంధనపల్లికి తన బంధువుల ఇంటికి వెళ్ళింది. మామడ గ్రామానికి తిరిగి వెళుతుండగా పాత ఎల్లాపూర్ గ్రామ శివారు సమీపంలో ప్రమాదవశాత్తు కింద పడిపోయింది. తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలు అల్లుడు చంద్రయ్య అతివేగం, నిర్లక్ష్యంగా మోటార్ సైకిల్ నడపడంతో ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. మృతురాలు కొడుకు మేకల రవీందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయుడికి సన్మానం



నవతెలంగాణ-ఆసిఫాబాద్

మండలంలోని రహపెల్లి ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి పదవి విరమణ పొందిన టాంటాం సత్యనారాయణను జిల్లా కేంద్రంలోని వడ్డేపల్లి గార్డెన్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ సహజమన్నారు. పనిచేసే చోట మంచి గుర్తింపు తెచ్చుకుంటే ప్రజలు వారిని ఎప్పటికీ మరిచిపోరన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మల్లికార్జున్, డీఈఓ అశోక్, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ప్రకాష్, పరీక్షల సహాయ సంచాలకుడు ఉదయబాబు, ఉపాధ్యాయులు శంకర్, స్వామి పాల్గొన్నారు.

బాలికపై లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తి రిమాండ్

నవతెలంగాణ-సిర్పూర్(టి)

మండలంలోని వెంకటరావుపేట గ్రామానికి చెందిన మూడు సంవత్సరాల బాలికపై అదే గ్రామానికి చెందిన బూదే రాజేందర్ అనే వ్యక్తి లైంగికదాడికి పాల్పడ్డాడని అతన్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని కాగజ్‌నగర్ డీఎస్పీ కరుణాకర్ తెలిపారు. గత నెల 30న మధ్యాహ్నం 12 గంటల సమయంలో బాలిక తన స్నేహితులతో కలిసి ఆడుకుంటుంది. ఇదే సమయంలో బూదె రాజేందర్ అమ్మాయిని తన ఇంటికి తీసుకొని పోయి ఆమెపై లైంగికదాడికి పాల్పడ్డాడని బాధితురాలి తండ్రి ఫిర్యాదు మేరకు ఎస్ఐ దికొండ రమేష్ నమోదు చేసి దర్యాప్తు చేసి వ్యక్తిని అరెస్టు చేసి సిర్పూర్ జూనియర్ సివిల్ కోర్టులో హాజరు పరచగా రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ తెలిపారు.

సాగు చేయనివ్వకుండా అడ్డు పడుతున్నారు

- కలెక్టర్‌ను కలిసిన ఆస్నాద్, ఓత్కులపల్లి గ్రామస్తులు



నవ తెలంగాణ-మంచిర్యాల

గత 40 ఏండ్లుగా సాగు చేసుకుంటున్న భూమిలోకి అటవీ శాఖ అధికారులు వచ్చి సాగు చేసుకోకుండా అడ్డు పడుతున్నారని చెన్నూర్ నియోజకవర్గానికి చెందిన ఆస్నాద్, ఓత్కులపల్లి గ్రామస్థులు సోమవారం కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. పట్టాపాస్ పుస్తకాలు ఉండి వ్యవసాయం చేసుకుంటున్న సర్వే నెంబర్ 582, 730, 732లో గల భూముల్లోకి అటవీ శాఖ అధికారులు గత 5 రోజులుగా సర్వేల పేరుతో వ్యవసాయ భూముల్లోకి చొరబడి సాగు చేసుకోకుండా అడ్డుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాతలు తండ్రుల నుంచి వచ్చిన భూమిలో సంవత్సరానికి రెండు పంటలు తీశామని, ఇప్పుడు విత్తనాలు కొనుక్కొని సాగు చేసుకునేందుకు సిద్ధం అయిన సమయం లో అటవీ శాఖ అధికారులు వచ్చి మా భూముల్లోకి మమ్ముల్ని పోనిస్తలేరని ఆరోపించారు. రెవెన్యూ రికార్డులలో పేర్లు ఉండి పట్టా పాస్ పుస్తకాలు కలిగి ఉన్నప్పటికీ అటవీ శాఖ అధికారులు సర్వేల పేరు తో మా వ్యవసాయ భూముల్లోకి చొరబడి వ్యవసాయం చేసుకోకుండా అడ్డు పడుతున్నారని, ఉన్నత అధికారులు స్పందించి తమ భూములు కాపాడాలని వేడుకున్నారు.

వైద్యుల సేవలు మరువలేనివి : జీఎం

నవతెలంగాణ-నస్పూర్

వైద్యులు చేసే సేవలు మరువలేనివని శ్రీరాంపూర్ ఏరియా జీఎం సంజీవరెడ్డి అన్నారు. సోమవారం జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా నస్పూర్ డిస్పెన్సరీలో డాక్టర్ పి.రమేష్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ ఆరోగ్య రంగానికి చేసిన సేవలకు గుర్తుగా 1991 జులై 1న జాతీయ వైద్యుల దినోత్సవాన్ని మొదటిసారిగా జరుపుకున్నామని, ఆయన పుట్టిన రోజునే జాతీయ వైద్యుల దినోత్సవం జరుపుకుంటున్నామని గుర్తు చేశారు. సింగరేణి వైద్యులు ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణలో అన్ని విధాల ముందు ఉంటున్నారని శ్రీరాంపూర్ ఏరియా వైద్య సిబ్బంది ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణకు చేస్తున్న సేవ అనివర్చనీయమైనదని కొనియాడారు. అలాగే నస్పూర్ ఆర్కే-8 డిస్పెన్సరీలలో ఆదునిక వైద్య సదుపాయాలను కల్పించడం జరుగుతుందని తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా శ్రీరాంపూర్ ఏరియా నుండి ఉత్తమ డాక్టర్‌గా ఎన్నికైన డాక్టర్ వేద వ్యాసును, అలాగే ఉత్తమ ఉద్యోగులుగా ఎన్నికైన వైద్య సిబ్బందిని జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షులు కె వెంకటేశ్వర్‌రెడ్డి, ఏజీఎం ఫైనాన్స్ మురళీధర్, ఆర్కే-5 గ్రూప్ గనుల ఏజెంట్ ఏవీ రెడ్డి, డీజీఎం పర్సనల్ పి అరవిందరావు, శ్రీరాంపూర్ ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ టి శ్రీనివాస్, ప్రాజెక్టు ఇంజనీర్ చంద్రశేఖర్, డాక్టర్లు వేద వ్యాసు, మురళీధర్, లోకనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

బొగ్గు బ్లాక్‌లను వేలం వేయకుండా సింగరేణికే అప్పగించాలి



నవతెలంగాణ-జైపూర్

తెలంగాణ రాష్ట్రంలో గల బొగ్గు గనులను వేలం వేయకుండా నేరుగా సింగరేణి సంస్థకు అప్పగించాలని టీబీజీకేఎస్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఇందారం-1ఏ గని మేనేజర్‌తో పాటు ఇందారం ఓపన్‌కాస్ట్ గని మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. బొగ్గు గనులు సింగరేణికి దక్కకుంటే సంస్థ తీవ్రంగా నష్టపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బొగ్గు గనుల వేలం పాటల ద్వార సింగరేణికి దక్కకుండా ప్రయత్నిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాన్ని నిరసిస్తూ నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సంధర్భంగా సింగరేణి సీఎండీ బలరామ్‌కు గని మేనేజర్ ద్వార శ్రీరాంపూర్ ఏరియా టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు పెట్టెం లక్ష్మన్ రాసిన లేఖను అందజేశారు. సింగరేణి సీఎండీ బాధ్యతలు చేపట్టి అభివృద్ధికి దోహదపడే పనులు అనేకంగా చేస్తున్నందున్నట్లు లేఖలో పేర్కొన్నారు. తెలంగాణలో బొగ్గు నిక్షేపాలను గుర్తించిన సింగరేణి సంస్థ కోట్లు ఖర్చు చేసినప్పటికీ సదరు బొగ్గు గనులు సింగరేణికి దక్కకుండా కుటిలయత్నం జరుగుతుందని ఆవేధన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇందారం గని ఇంచార్జీ కటుకూరి రత్నాకర్‌రెడ్డితో పాటు నాయకులు గోపాల్, తిరుపతి, దేవేందర్ రెడ్డి, నరేందర్, నరేష్, నర్సయ్య, బండారి శ్రీనివాస్, రమణ కుమార్, యాకూ అలీ, శ్రీనివాస్, కట్టుకు శ్రీనివాస్, ఐకే-1ఏ కార్మికులు సమ్మయ్య దాసరి రవి కిరన్, రామారావు, మహేందర్, మహేష్ కుమార్, సతీష్ పాల్గొన్నారు.